గురువారం 19, జూన్ 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే

## జగన్ శవరాజకీయాలు!

- మొన్న రాప్తాడులో శవరాజకీయం
- నిన్న తెనాలిలో రౌడీషీటర్ల పరామర్శ
- నేడు బెట్టింగ్ రాయుడి మృతికి ఏడాది తర్వాత పరామర్శ

6

## కొనుగోలులో వేగం పెంచండి



- హెచ్డీ బర్లీ పొగాకు, కోకో, మామిడిపై సీఎం ఆదేశం
- పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలని సూచన
- ఏ దశలోనూ రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- పంట వివరాలు, పర్యవేక్షణకు సాంకేతికత వాడండి
- ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాలి
- ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానం
- మద్దతు ధరలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

2

# వేధింపులకు పాల్పడొద్దు!

- ❑ పన్నుల వసూళ్లలో అవగాహన కల్పించండి
- ❑ లొసుగులు వాడుకుని రెవెన్యూకి గండి కొడితే కఠిన చర్యలు
- ❑ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల సేవలు యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి
- ❑ ఆదాయార్జనకు కొత్త మార్గాలు అన్వేషించండి
- ❑ ఆదాయార్జన శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు

2





## ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ పనితీరు భేష్

- కేంద్ర సహకారం కొనసాగుతుంది
- మంత్రి లోకేష్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ
- అమిత్‌షాను ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి లోకేష్

4



## పాదయాత్రతో ఏపీ ప్రజల్లో చైతన్యం తెచ్చారు

- మంత్రి నారా లోకేష్‌కు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అభినందనలు
- ఉపరాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన యువనేత
- యువగళం పుస్తకం బహూకరణ

4



## రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయండి

- హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించండి
- కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు మంత్రి లోకేష్ వినతి

4



## కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు సహకరించండి

4

- కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌కు లోకేష్ వినతి




## ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మక సంస్కరణలు

- లెర్నింగ్ అవుట్ కమ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీలో మంత్రి లోకేష్

3

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేష్

- వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ
- ఇంటిపై తీసుకున్న రుణాన్ని తీర్చిన మంత్రి
- బాలకోటిరెడ్డి సతీమణికి నెలనెలా ఆర్థికసాయం అందజేత

5



## బెట్టింగ్ వేయించి చంపావ్..

- నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య పాపం నీదే జగన్‌రెడ్డి
- మద్యం కుంభకోణం నుంచి డైవర్షన్‌కు డ్రామాలు
- పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం

8

## శవరాజకీయాలు జగన్‌కే చెల్లుబాటు

- సత్తెనపల్లి పర్యటన నీచ రాజకీయానికి నిదర్శనం
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజం

5

# వేధింపులకు పాల్పడొద్దు!

- పన్నుల వసూళ్లలో అవగాహన కల్పించండి
- లొసుగులు వాడుకుని రెవెన్యూకి గండి కొడితే కఠిన చర్యలు
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల సేవలు యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి
- ఆదాయార్జనకు కొత్త మార్గాలు అన్వేషించండి
- ఆదాయార్జన శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో వ్యాపారం చేసి పన్నులు ఎగవేద్దామని అనుకుంటే ఇక కుదరదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పన్నుల ఎగవేతకు దారులు మూసేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవస్థలో లొసుగులను వాడుకుని ప్రభుత్వాదాయానికి నష్టం కలిగించేందుకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై నిర్వహించిన సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులకు రెవెన్యూ లక్ష్యాలకు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేశారు. అదే సమయంలో పన్ను వసూళ్లలో వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు.పన్ను వసూళ్లకు సంబంధించి వారిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పన్ను చెల్లింపులకు సంబంధించి 2017నుంచి ఉన్న సమాచారాన్ని విశ్లేషించాలని సీఎం సూచించారు. ఎగవేతదారులకు ప్రభుత్వమిచ్చే ప్రోత్సాహకాల గురించి కూడా పునరాలోచన చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ప్రభుత్వ శాఖలు చేసే పన్ను వసూళ్లకు సంబంధించి ప్రజలనుంచి అభిప్రాయ సేకరణ కూడా చేస్తామని సీఎం చెప్పారు. ప్రజలనుంచి సంతృప్తి వ్యక్తం కావటమే కూటమి ప్రభుత్వానికి ముఖ్యమన్నారు. మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1.24 లక్షల కోట్లమేర ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. ఆదాయాన్ని పెంచుకోగలిగితే అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత చేయగలుగుతామని సీఎం చంద్రబాబు చెప్పారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ, సహా వాణిజ్య పన్నుల వసూళ్లకు సంబంధించి ఆయా జిల్లాల జాయింట్ కమిషనర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించటంపై చిత్తూరు, కర్నూలు, కాకినాడ, అనంతపురం, నెల్లూరు జిల్లాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్లను సీఎం అభినందించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తేనే సమస్యలు తొలగుతాయని సీఎం అన్నారు. ఈ ప్రక్రియ జరగకపోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి శాశ్వతంగా ఇబ్బందుల్లో పడుతుందని హెచ్చరించారు. విశాఖ, విజయవాడలాంటి నగరాలనుంచి రాష్ట్ర ఆదాయానికి తోడ్పడేలా రెవెన్యూ ఆర్జన పెరిగేలా చూడాలని చంద్రబాబు సూచించారు.

## పెరిగిన రెవెన్యూ కలెక్షన్లు

గతేడాదితో పోలిస్తే రెవెన్యూ వసూళ్లు పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో 2025 ఏప్రిల్ నెలలో రూ.906.12 కోట్లు, మేలో రూ.916 కోట్ల మేర వసూలైనట్టు అధికారులు వివరించారు. గతేడాది ఇదే సమయానికి ఏప్రిల్‌లో రూ.663.29 కోట్లు, మేలో రూ.583 కోట్లమేర ఉన్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయం క్రమంగా పెరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జీఎస్టీ, వాణిజ్య పన్నుల రాబడి 5.71శాతం మేర పెరిగాయని స్పష్టం చేశారు. జీఎస్టీ, వాణిజ్య పన్నులకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.43,020 కోట్ల మేరకు వసూళ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నూతన మద్యం విధానం ద్వారా వ్యవస్థను పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నూతన మద్య విధానం అమలు అనంతరం రాష్ట్రానికి రూ.2,432 కోట్ల మేర ఆదాయం పెరగనున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. గనుల శాఖలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపగ్రహ సమాచారాన్ని అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఖనిజాలు, ఇసుక తవ్వకాలకు సంబంధించి ఖచ్చితమైన డేటాను సేకరించడంతోపాటు ఆదాయం ఆర్జించేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. తద్వారా 30నుంచి 40శాతంమేర అదనంగా ఆదాయాలు పెంచుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. మరోవైపు రాష్ట్రంలో అటవీశాఖ ఆధీనంలో ఉన్న ఎర్రచందనం విక్రయానికి సంబంధించి అంతర్జాతీయంగా ఉన్న ధరల్ని బేరీజు వేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## పనితీరు, ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు

ఆదాయార్జనలో కీలకమైన శాఖలు, విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచే అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సరైన వ్యక్తులు సరైనచోట ఉంటేనే మెరుగైన ఫలితాలను సాధించగలుగుతామని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించగలిగిన వారు సరైన స్థానాల్లో ఉండాలని స్పష్టం చేశారు. దీనిపై కసరత్తు చేయాల్సిందిగా సీఎం ఆదేశించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖకు సంబంధించిన సేవలు మరింత యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

# కొనుగోలులో వేగం పెంచండి

- హెచ్డీ బర్లీ పొగాకు, కోకో, మామిడిపై సీఎం ఆదేశం
- పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలని సూచన
- ఏ దశలోనూ రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- పంట వివరాలు, పర్యవేక్షణకు సాంకేతికత వాడండి
- ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాలి
- ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానం
- మద్దతు ధరలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి (చైతన్య రథం): పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరముందని సీఎం చంద్రబాబు అన్నారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరతోపాటు వివిధ అంశాలను ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు 80 మిలియన్ కేజీలమేర ఉత్పత్తి వచ్చిందని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటివరకూ 27 మిలియన్ కేజీల మేర విక్రయాలు జరిగినట్టు తెలిపారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లీ పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీలమేర పొగాకును ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని అధికారులు వివరించారు. బాపట్ల -3, గుంటూరు-2, పలనాడు-1, ప్రకాశం-1 పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని.. వీటి ద్వారా రేపటినుంచే కొనుగోలు ముమ్మరం చేస్తామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. కొనుగోలు కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకూ అందేలా చూడాలని సీఎం ఆదేశించారు.

## ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ అమలు చేయండి

పామ్ ఆయిల్‌పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12శాతంనుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్‌లో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతుల దగ్గర ఉండాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతం మామిడికి ఒక్కో కిలోకు రూ.4 చొప్పున అదనంగా మద్దతుధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8కి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. మరోవైపు ఈ ఏడాదిలో కోకో 12 వేల మెట్రిక్ టన్నులమేర ఉత్పత్తి వచ్చిందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 10 వేల మెట్రిక్ టన్నులమేర విక్రయాలు జరిగాయన్నారు. ప్రతీరోజూ 80నుంచి 100మెట్రిక్ టన్నులమేర కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. జూలై మొదటి వారానికి మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండ్లకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లు మరిన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అంతర్జాతీయ మార్కెట్‌కు అవసరమైనట్టుగా ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలను అమలు చేయాల్సిందిగా సీఎం సూచించారు. సమావేశంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షకు హాజరయ్యారు.

చైతన్యరథం

# ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మక సంస్కరణలు

- లెర్నింగ్ అవుట్ కమ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీలో మంత్రి లోకేష్




న్యూఢిల్లీ (చైతన్యరథం): ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మక సంస్కరణలను అమలు చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి లోకేష్ బుధవారం సాయంత్రం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాప్రమాణాల మెరుగుదలకు చేపడుతున్న సంస్కరణలను కేంద్రమంత్రికి వివరించారు. ఇందులో భాగంగా ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లాజూూా) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా విద్యాప్రమాణాల మెరుగుదలకు 9600 మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటుచేసి, వన్ క్లాస్ – వన్ టీచర్ విధానాన్ని అమలు చేస్తున్నాం. అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 లీప్ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నాం. 700 యూపీ స్కూళ్లను హైస్కూళ్లుగా అప్‌గ్రేడ్ చేశాం. అకడమిక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇస్తున్నాం. ఎటువంటి రాజకీయం జోక్యం లేకుండా టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెచ్చి సీనియారిటీ ప్రాతిపదికను ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను విజయవంతంగా పూర్తిచేశామని మంత్రి లోకేష్ తెలిపారు.

## విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం

రాష్ట్రంలో కొత్తగా 80 పీఎంశ్రీ స్కూళ్లు, పీఎం జన్‌మన్ పథకం కింద 79 హాస్టళ్లు మంజూరు చేశారు, స్టెమ్ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్ కోసం రూ.186 కోట్లు అందించి విద్యారంగ అభివృద్ధికి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు. మనబడి – మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా పీఎంశ్రీ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 125 ఆటిజం స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములుగా చేసేందుకు ఈ ఏడాది జులై 5న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ (పీటీఎం)ను నిర్వహిస్తున్నాం. విద్యార్థుల పనితీరును వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేస్తున్నాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీలను భాగస్వాములను చేస్తున్నాం. విద్యారంగ అభివృద్ధికి సలహాల కోసం ప్రతివారం టీచర్స్ యూనియన్లు, ఉత్తమ ఉపాధ్యాయులతో సమావేశమవుతున్నాం. జూలై 5 న జరిగే మెగా పీటీఎం కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను లోకేష్ ఆహ్వానించారు. ఆగస్ట్‌లో విద్యా శాఖ మంత్రుల కాంక్లేవ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ కు అవకాశం ఇవ్వాలని లోకేష్ కోరగా అందుకు ధర్మేంద్ర ప్రధాన్ అంగీకరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా శాఖలో తీసుకొచ్చిన సంస్కరణలపై అధ్యయనం చెయ్యాలని కేంద్ర విద్యా శాఖ అధికారులకు ధర్మేంద్ర ప్రధాన్ సూచించారు. విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్న లోకేష్‌ను కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు.



## వెనుకబడిన విద్యార్థుల కోసం విద్యాశక్తి

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో లెర్నింగ్ అవుట్ కమ్స్ (అభ్యసనా ఫలితాలు)కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇందులో భాగంగా ప్రైమరీ స్కూళ్లలో గ్యారంటీడ్ ఎఫ్ ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ) ప్రోగ్రామ్‌ను అమలు చేయబోతున్నాం. యాక్టివ్ లెర్నింగ్‌లో భాగంగా క్లిక్కర్స్, సమ్మరీ వీడియోలు, ప్రిస్క్రిప్టివ్ హోం వర్క్, పాల్ మోడల్ ను అమలు చేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం విద్యాశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. సెమిస్టర్ వైజ్ టెక్స్ట్ బుక్స్, ఎసెస్‌మెంట్ బుక్ లెట్స్ అందజేస్తున్నాం. రాబోయే మూడేళ్లలో నూరుశాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా ప్రాజెక్టు అ, ఆ (అక్షర ఆంధ్ర)ను ఏర్పాటుచేశామని మంత్రి లోకేష్ తెలిపారు.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

విద్యార్థుల సమగ్రాభివృద్ధి, సంక్షేమం కోసం పలు చర్యలు చేపడుతున్నాం. నూరుశాతం ఎన్‌రోల్ మెంట్, చైల్డ్ ట్రాకింగ్ కోసం 85శాతం అపార్ ఐడి నమోదును ఇప్పటికే పూర్తిచేశాం. విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుదల, లింగసమానత్వంపై ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు ద్వారా ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలను, రాజ్యాంగంపై అవగాహన కోసం బాల రాజ్యాంగాన్ని విద్యార్థులకు అందించబోతున్నాం. విద్యార్థుల్లో మానసిక వికాసం కోసం పాఠశాలల్లో యోగా, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, ఎన్‌జిసి, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ఇస్తున్నాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించి, స్పోర్ట్స్, ఇతర విద్యేతర కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నాం. యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ లో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో చైతన్యవంతం చేస్తున్నాం. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు షైనింగ్ స్టార్స్ పేరిట సత్కరిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం 255 మెంటల్ హెల్త్ కౌన్సిలర్లను ఏర్పాటుచేశామని మంత్రి లోకేష్ వివరించారు.

## యూనిఫైడ్ యాక్ట్ కోసం కసరత్తు

రాష్ట్రంలో ఉన్నత విద్యను బలోపేతం చేసేందుకు యూనివర్సిటీల్లో ఏకీకృత చట్టం తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నాం. యూనివర్సిటీల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు కృషిచేస్తున్నాం. కేజీ టు పీజీ కరిక్యులమ్‌లో మార్పులు తెస్తున్నాం. రాష్ట్రంలో కొత్తగా వచ్చే పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఎన్ఎస్ క్యుఎఫ్ నైపుణ్యాభివృద్ధి కోర్సులను అమలుచేస్తున్నాం. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత ఉపాధి అవకాశాలు పెంచేలా క్యాంపస్ లలోనే శిక్షణ ఇస్తున్నాం. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుచేయబోయే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీని డిజిటల్ యూనివర్సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. సమర్థ్, స్వయం, స్వయం ప్లస్ కార్యక్రమాల అమలు వల్ల ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జిఇఆర్) 36శాతం నుంచి 50శాతానికి పెరిగింది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో భాగంగా రాష్ట్రంలో కొత్త యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తునాం. విశాఖపట్నంలో ఏఐ యూనివర్సిటీ, అమరావతిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (××ఖూజు=)ని ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి బడిబయట ఉండకూడదు, చదువు పూర్తిచేసిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం లభించాలన్న లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు శబరి, సానా సతీష్, లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, కేశినేని శివనాథ్, బస్తిపాటి నాగరాజు, కేంద్ర విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ పనితీరు భేష్

- కేంద్ర సహకారం కొనసాగుతుంది
- మంత్రి లోకేష్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ
- అమిత్‌షాను ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి లోకేష్



న్యూఢిల్లీ (చైతన్యరథం): ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్‌కు కేంద్రప్రభుత్వ సహకారం కొనసాగుతుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌తో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అమిత్ షాతో మంత్రి నారా లోకేష్ బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను లోకేష్ వివరించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోదీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు సుదీర్ఘ పాలన అనుభవం ఏపీని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా పేర్కొన్నారు.



# పాదయాత్రతో ఏపీ ప్రజల్లో చైతన్యం తెచ్చారు

- మంత్రి నారా లోకేష్‌కు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అభినందనలు
- ఉపరాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన యువనేత
- యువగళం పుస్తకం బహూకరణ



న్యూఢిల్లీ (చైతన్యరథం): గత ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్ర ద్వారా ఏపీ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌ను భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అభినందించారు. ఉపరాష్ట్రపతి ధన్కర్‌తో మంత్రి నారా లోకేష్ బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికి ఉపరాష్ట్రపతి ధన్కర్ స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ధన్కర్ వాకబు చేయగా, రూ.64వేల కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తిచేస్తామని లోకేష్ చెప్పారు. ఈనెల 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ప్రధాని నరేంద్రమోదీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమం చరిత్ర సృష్టించబోతోందని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని తాను ఎంచుకున్నానని లోకేష్ చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకొని పోరాడానని ధన్కర్ అన్నారు. ఈ సందర్భంగా 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకు కడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి మంత్రి లోకేష్ అందజేశారు. పాదయాత్ర ద్వారా ఏపీ ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను ఉపరాష్ట్రపతి ధన్కర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, కేశినేని చిన్ని, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్, శబరి పాల్గొన్నారు.



# కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు సహకరించండి

- కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌కు లోకేష్ వినతి



న్యూఢిల్లీ (చైతన్యరథం): కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాయలసీమలో హైకోర్టు బెంచి ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరిక, కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటుకు సహకరించాలని కోరారు. న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500కి.మీ.కు పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. యువగళం పాదయాత్ర సందర్భంగా సీమ ప్రజలు, న్యాయవాదులు.. కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయాలని విన్నవించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా త్వరిత గతిన బెంచి ఏర్పాటుకు సహకరించాలి. రాష్ట్రంలోని కోర్టుల్లో జ్యుడిషియరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి సహకారం అందించండి. ఈ సందర్భంగా యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని మంత్రి లోకేష్ కేంద్రమంత్రికి అందజేశారు.



# రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయండి

- హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించండి
- కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు మంత్రి లోకేష్ వినతి



న్యూఢిల్లీ (చైతన్యరథం): పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు ఏపీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు.కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేష్ బుధవారం న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ...రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, ఖర్జూర వంటి పండ్ల తోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారన్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలని కేంద్ర మంత్రిని లోకేష్ కోరారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తిరుపతి ట్రిపుల్ ఐటిలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి నేను ఏపీకి వస్తున్నాను. జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నా. మీరు కూడా వస్తే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దాం. అన్నదాతలకు మేలు చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్రమంత్రి పాశ్వాన్ చెప్పారు. అనంతరం యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని చిరాగ్ పాశ్వాన్‌కు మంత్రి లోకేష్ అందించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేష్

- వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ
- ఇంటిపై తీసుకున్న రుణాన్ని తీర్చిన మంత్రి
- బాలకోటిరెడ్డి సతీమణికి నెలనెలా ఆర్థికసాయం అందజేత

అమరావతి (చైతన్యరథం): కార్యకర్తే అధినేత అనే మాటను శిరసావహిస్తూ ఆపదవేళవారికి అన్ని విధాల అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. గత ప్రభుత్వ పాలనలో వైసీపీ రౌడీ మూకల దాడిలో దారుణహత్యకు గురైన పల్నాడుజిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి పెద్దకొడుకులా జీవితాంతం అండగా ఉంటాననే హామీని మంత్రి లోకేష్ నిలబెట్టుకున్నారు. దివంగత వెన్నా బాలకోటిరెడ్డి ఇంటిపై తీసుకున్న రుణాన్ని మంత్రి లోకేష్ తీర్చారు. ఆయన సతీమణి వెన్నా నాగేంద్రమ్మకు నెలనెలా ఆర్థికసాయం అందజేస్తూ ఇంటికి పెద్దకొడుకులా అండగా నిలిచారు.

**పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్**

అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పని చేశారు. ప్రజల్లో మంచి గుర్తింపుతెచ్చుకున్నారు.దీనిని ఓర్చుకోలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చిచంపారు. హత్యకు ఆరునెలల ముందు కూడా కత్తులతో దాడికి తెగబడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చినతర్వాత గత నెల 21వ తేదీన బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలుపించుకున్న మంత్రి లోకేష్.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, తాము నివసిస్తున్న ఇల్లు కూడా తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి వారు తీసుకువచ్చారు.



దీంతో పార్టీకోసం జీవితాంతం కష్టపడిన వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి పెద్దకొడుకులా జీవితాంతం అండగాఉంటానని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్ నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. ఉండవల్లి నివాసం లోనూ కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలుస్తున్నారు.

# 21న యావత్ ప్రపంచం చూపు విశాఖ వైపు



- యోగాంధ్ర కార్యక్రమానికి పటిష్ఠ ఏర్పాట్లు
- మంత్రి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి

విశాఖపట్నం (చైతన్యరథం): ఈ నెల 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు.బుధవారం నాడు విశాఖ దసపల్లా హెూటల్‌లో మంత్రులు అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్‌రెడ్డి, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్‌తో కలసి బుధారం మీడియా సమావేశంలో మంత్రి డోలా మాట్లాడుతూ... యోగా మన సాంప్రదాయానికి ప్రతిరూపం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరి ఆరోగ్య జీవనశైలిలో భాగం. ప్రధాని నరేంద్ర మోదీ భావనలతో ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ఇప్పటివరకు 10యోగా దినోత్సవాలు ఘనంగా నిర్వహించాం, 11వ యోగా దినోత్సవాన్ని విశాఖ నగరంలో జరపడం రాష్ట్రానికి గర్వకారణం. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ  హాజరుకానుండగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా యోగాసనాల్లో పాల్గొననున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 175 దేశాల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. విశాఖ బీచ్‌లో కాళీమాతఆలయం నుంచి యోగా ప్రదర్శన ఉంటుంది. ఇక్కడ 3 లక్షల 26వేల మందితో యోగా చేయించడమే లక్ష్యంగా పెట్టు కున్నాం. అలాగే మొత్తం 5 లక్షల మంది పాల్గొననున్న యోగా కార్యక్రమం ద్వారా విశాఖ నగరంలో గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పేలా ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మందిని ఈ యోగా ప్రదర్శనలో భాగం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ కార్యక్రమంలో 25వేల మంది విద్యార్థులు 108 సూర్య నమస్కారాలు చేస్తారు. వీటన్నింటికీ విశాఖ వేదికగా మారనుంది. ఇది రాష్ట్రానికి దక్కిన అపూర్వ గౌరవం, అందరూ దీనిలో భాగం కావాలి. 14 సంవత్సరాలు పైబడినవారంతా కార్యక్రమంలో పాల్గొననుండగా, దూరప్రాంతాల నుంచి వచ్చే వారికోసం రవాణా, భోజన వసతి, బస, మరుగుదొడ్ల ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశాం. ఇప్పటికే కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. ఎవరికీ ఇబ్బంది కలగకుండా నిర్దిష్ట సమయానికి అంటే తెల్లవారుజామున 5 గంటలకే కార్యక్రమ ప్రాంగణాలకు చేరేలా చర్యలు తీసుకున్నాం. ఈ కార్యక్రమ విజయవంతానికి వాలంటీర్లు, సిబ్బంది సమష్టిగా సమన్వయంతో పనిచేయాలన్నారు. మీడియా కూడా ఈ కార్యక్రమ విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి కోరారు. యోగా అనేది జీవితంలో ఒక భాగంగా మారాలని, ప్రజలందరూ దీన్ని ఆచరించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ఆ సందేశాన్ని ప్రపంచానికి ఇవ్వాలనే ఉద్దేశంతోనే విశాఖ వేదికగా ఎంపిక చేశామని మంత్రి బాలవీరాంజనేయస్వామి స్పష్టంచేశారు.

# శవరాజకీయాలు జగన్‌కే చెల్లుబాటు

- క్రిమినల్స్, చరిత్రహీనులు, గంజాయి ముఠాలకు మద్దతు దుర్మార్గం
- సత్తెనపల్లి పర్యటన నీచ రాజకీయానికి నిదర్శనం
- ఏడాది కింద చనిపోయిన వ్యక్తి కుటుంబానికి పరామర్శ పేరుతో అల్లర్లకు కుట్ర
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజం



విశాఖపట్నం (చైతన్యరథం): జగన్ రెడ్డికి శవరాజకీయాలు చేయటం అలవాటుగా మారిందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. నేరస్థులు, చరిత్రహీనులు, గంజాయిముఠాలకు జగన్ మద్దతుగా నిలవడం అత్యంత దుర్మార్గమని తప్పుబట్టారు. విశాఖలోని వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో యోగాంధ్ర-2025 ఏర్పాట్లపై, జగన్ సత్తెనపల్లి పర్యటనపై మంత్రి అనగాని మాట్లాడారు. ప్రజల సమస్యల పట్ల జగన్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆయన ఎప్పుడూ శవ రాజకీయాలే చేస్తాడని మంత్రి అనగాని ధ్వజమెత్తారు. జగన్ ఎప్పుడూ ప్రజల బాధలపట్ల స్పందించలేదని మంత్రి మండిపడ్డారు. గతంలో ప్రకృతి విపత్తులు, హింసాకాండలు జరిగినా ఆయనబాధితులను పరామర్శించలేదని, కానీ క్రిమినల్స్, చరిత్రహీనులు, గంజాయి ముఠాలకు మాత్రం మద్దతుగా నిలుస్తున్నారని మండిపడ్డారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో నాగమల్లేశ్వరరావు మరణంపై జగన్ చేస్తున్న పరామర్శ కూడా శవ రాజకీయాల్లో భాగ మేనని అనగాని ఆరోపించారు. ఇతడు గతేడాది బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోయి గడ్డి మందు తాగి చనిపోయాడు. మా ప్రభుత్వం ఏర్పడక ముందే ఇది జరిగింది. ఏడాది తర్వాత ఆయన ఇంటికి వెళ్లి పరామర్శ పేరుతో రాజకీయాలు చేయడం ప్రజల హితం కోసం కాదన్న విషయం స్పష్టమవుతోందన్నారు.

విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ ఘటనను గుర్తు చేస్తూ.. వైసీపీ పాలనలో తాము ప్రజా చైతన్య యాత్రకు వెళ్లినప్పుడు రాళ్లు, చెప్పులతో దాడికి గురయ్యామని తెలిపారు. అయితే ఇప్పుడు జగన్ పర్యటనకు ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు పెట్టలేదన్నారు. ఇంతకు ముందు అనంతపురం జిల్లా పర్యటనలో జగన్ హెలికాప్టర్‌పై తానే రాయి వేసుకుని డ్రామాలు చేశాడని అని మంత్రి దుయ్యబట్టారు. ప్రకాశం జిల్లా పొదిలిలో రైతుల పొగాకు పంటను కావాలనే తొక్కించారని విమర్శించారు. రైతు సుభిక్షంగా ఉండాలన్నదే మా ధ్యేయం అని అన్నారు. జగన్ పార్టీని లష్కరే తోయిబా తరహా తీవ్రవాద సంస్థలా మలుస్తున్నాడని అంటూ తీవ్రంగా విమర్శించారు సైకో అనే పదం జగన్‌కు సరిగ్గా సరిపోతుందని వ్యాఖ్యానించారు. జగన్ ర్యాలీలో చనిపోయిన ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తి సింగయ్య (53) కుటుంబాన్ని పరామర్శించకపోవడం, కనీసం ఆసుపత్రికి తరలించకపోవడం దళితుల పట్ల జగన్ నిర్లక్ష్యాన్ని చూపుతోందని తప్పుబట్టారు. మేము జగన్ పర్యటనలను అడ్డుకోము.. కానీ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఊరుకోబోమని మంత్రి అనగాని స్పష్టం చేశారు.


**ప్రతిష్ఠాత్మకంగా యోగా దినోత్సవం**

రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ, హ్యాపీ స్టేట్‌గా మార్చాలని సీఎం చంద్రబాబు కోరుకుంటున్నారని మంత్రి తెలిపారు. యోగాంధ్ర-2025కు ప్రధాని మోదీ విశాఖను ఎంచుకోవడం చరిత్రాత్మకం అన్నారు. యోగాంధ్ర-2025 గ్లోబల్ కార్యక్రమన్నారు. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచమంతా వీక్షించనున్నట్లు తెలిపారు. ఈనెల 21న యోగా చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. విశాఖలో సుమారు ఆరు లక్షల మంది యోగా చేసేందుకు యాప్‌లో నమోదు చేసుకున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాని మోదీ ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి యోగా ప్రయోజనాలను చాటిచెప్పనున్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని మీడియా సైతం హైలెట్ చేయాలి. ఈ కార్యక్రమంలో 25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 సార్లు సూర్య నమస్కారాలు చేయనున్నారు. ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కనుండడం చరిత్ర. ఈ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సుళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాటు చేశాం. ఇంతకు ముందే మచిలీపట్నంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. గత ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాల్ని అటకెక్కించింది. యోగాంధ్రలో ప్రతి కంపార్ట్ మెంట్ పర్యవేక్షణకు ఒక ఐఏఎస్, మంత్రిని నియమించారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

## మద్యం కుంభకోణంనుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే

# జగన్ శవరాజకీయాలు!

- మొన్న రాప్తాడులో శవరాజకీయం.
- నిన్న తెనాలిలో రౌడీషీటర్ల పరామర్శ.
- నేడు బెట్టింగ్ రాయుడి మృతికి ఏడాది తర్వాత పరామర్శ.
- జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని చావుబతుకుల్లో ఉన్న వ్యక్తిని సకాలంలో హాస్పిటల్‌కు తరలించే ఏర్పాట్లు చేయకుండా వెళ్లిపోయిన జగన్.
- గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలోని లాలపురం హైవేపై జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొట్టడంతో సింగయ్య(53)కు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడిని వైకాపా కార్యకర్తలు రోడ్డుపక్కన పడేసిపోయారు. స్థానికులు ఆసుపత్రికి తరలిస్తే.. చికిత్స పొందుతూ మృతిచెందాడు.
- జగన్ అనధికార ర్యాలీలో సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద జరిగిన తోపులాటలో పాపసాని జయవర్ధనరెడ్డి (30) సొమ్మసిల్లి పడిపోయాడు. అతన్ని ఆసుపత్రికి తరలించేసరికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు.
- తన కాన్వాయ్‌లో గాయపడి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న కార్యకర్తల ప్రాణాలు గాలికి వదిలేసి.. జగన్ శవాల్ని మాత్రమే పరామర్శిస్తారా? క్షతగాత్రుల ప్రాణాలు కాపాడరా?
- పరామర్శకు వేలాదిమంది సమీకరణలెందుకు?
- మద్యం దోపిడీ డబ్బులు వెదజల్లి.. వేలమంది ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, రేషన్ బియ్యం, ఎర్రచందనం మాఫియా గ్యాంగుల అనుచరుల్ని సమీకరించి మృతుల పరామర్శలో "సీఎం-సీఎం" అంటూ అరిపించుకోవడం ఉన్మాదం కాదా?
- నిజంగా మృతుని కుటుంబాన్ని పరామర్శించడం కోసమే అయితే.. పోలీసు నిబంధనలు పాటించివుంటే నేడు రెండు నిండు ప్రాణాలు పోయేవి కాదుకదా?
- మీ స్వార్థ రాజకీయం కోసం ఎందరి ప్రాణాలు తీస్తారు? ఎంతమందిని కేసులపాలు చేస్తారు? అలజడి సృష్టించి ట్రాఫిక్‌కు అడ్డ తగులుతూ ప్రయాణికుల్ని, ప్రజల్ని అల్లాడిస్తారు. శాంతిభద్రతలు కాపాడే పోలీసులపై ఎందుకు దౌర్జన్యం చేస్తారు? "ఎదురొస్తే తొక్కి పడేస్తా"మని, '29లో అధికారంలోకి వచ్చి జాతరలో బలిచ్చినట్టు రఫరఫా నరికేస్తాం..' ఫ్లెక్సీలు ప్రదర్శించడం ఉన్మాదం కాక మరేమిటి? ఇది చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం కాదా?
- మాజీ ముఖ్యమంత్రివై ఉండి.. నిస్సిగ్గుగా, బహిరంగంగా కులాల ప్రాతిపదికన విద్వేష ప్రస్తావనలు.. రాజకీయ దిగజారుడు కాక మరేమిటి? అయినా నేరగాళ్లకు కులాలు వర్తించవని తెలియదా? అనుచిత వ్యాఖ్యలు.. సమాజాన్ని భ్రష్టుపట్టించాలన్న కుట్ర కాక మరేమిటి?
- పరామర్శలు ప్రజల కోసమే అయితే.. అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలు లేవనెత్తవచ్చుకదా? ఆ పని చేయకుండా ఎందుకీ ఉన్మాదం?
- మద్యం కుంభకోణం కేసులపైనుండి ప్రజల దృష్టి మళ్లించడానికి పథకం ప్రకారం శవరాజకీయాలు చేస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమం నుంచి ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి చేస్తున్నారు. 'తల్లికి వందనం'పై ప్రజలలో పెల్లుబుకుతున్న స్పందనను మళ్లించడానికి దుర్మార్గ చర్యలకు పాల్పడుతున్నారు.
- ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఈ ఉన్మాదుల పట్ల ప్రజా చైతన్యం పెంచాలి.
- ప్రభుత్వం ఉన్మాదులు, మాఫియాలపట్ల కఠినంగా వ్యవహరించడం ఎంతైనా ఆహ్వానించదగ్గ విషయం.
- జగన్ పాలనలో ఏడాదికి ప్రజలపై 1.50 లక్షల పోలీసు కేసులు పెట్టారు.
- కూటమి పాలనలో మాఫియాలు, దౌర్జన్యకారులపై ఏడాదికి లక్షలోపే కేసులు నమోదు చేశారు.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# బనకచర్లపై బీఆర్ఎస్ బతుకు డ్రామా



బనకచర్ల రాయల సీమ సాగునీటి జీవనాడి. పోలవరం-బనకచర్ల అనుసంధానంతో బనకచర్ల రెగ్యులేటర్‌కు గోదావరి వరద జలాలు తరలించి రాయలసీమను కరువు రక్కసినుండి రక్షించాలన్నది ఏపీ సీఎం చంద్రబాబు సంకల్పం. సముద్రంలోకి వృధాపోతున్న గోదావరి నదీ జలాల్లో 200 టిఎంసీని కృష్ణానదికి తరలించి.. అక్కడనుండి బొల్లాపల్లి రిజర్వాయర్‌కి తరలించి.. అక్కడినుంచి లిఫ్టుల ద్వారా నల్లమల పర్వతశ్రేణులగుండా నిర్మించే 30 కిలోమీటర్ల సొరంగ మార్గం ద్వారా రోజుకు రెండు టీఎంసీ నీటిని బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ప్రకాశం, నెల్లూరు, ఉమ్మడి రాయలసీమ జిల్లాల నీటి పారుదలరంగం ముఖచిత్రమే మారి రాయలసీమలో రత్నాలు పండనున్నాయి. రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులూ వెలుగొండ సహ వర్షాభావ పరిస్థితుల్లోనూ జలకళను సంతరించుకోనున్నాయి. ఒకపక్కన కరువు, మరో పక్కన ఎగువ రాష్ట్రాలనుండి కృష్ణానదికి నీరు రాని పరిస్థితి. వచ్చిన వరద నీటిని విద్యుదుత్పత్తి పేరిట తెలంగాణ ప్రభుత్వం తోడేస్తూ జలదోపిడీకి పాల్పడుతుంది. సెధవత్తన వర్షాలు పడకపోతే శ్రీశైలంనిండే పరిస్థితి లేదు. 2015లో ముందు చూపుతో పట్టిసీమను నిర్మించి 13 లక్షల ఎకరాల కృష్ణా డెల్టాను, రైతులను ఆదుకున్న విధంగానే, వృధాపోతున్న గోదావరి జలరాశిని ప్రయోజక సాధనంగా మలిచి రాయలసీమలో కరవును శాశ్వతంగా పారదోలాలన్నదే సీఎం చంద్రబాబు పట్టుదల. జలవనరులను కంటికి రెప్పలా సంరక్షించుకోవడం కోసం నిర్దుష్ట ప్రణాళికతో గోదావరి-పెన్నా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రానికి పోలవరం ఎంత అవసరమో, రాయలసీమకు బనకచర్ల కూడా అంత అత్యవసరమైంది.

వర్షాకాలం గోదావరికి వరద పోటెత్తి ప్రాజెక్టులు నిండటంతోపాటు ఏటా కనీసం 3వేల టీఎంసీ జలాలు సముద్రం పాలవుతున్నాయి. సముద్రంలో వృధాగా కలిసే 3వేల టీఎంసీ నీళ్లలో 200 టీఎంసీ తీసుకొంటామని ఏపీ ప్రభుత్వం చెప్పగానే.. తెలంగాణలో బిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారం మాట్లాడుతూ అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారు. సముద్రం పాలవుతున్న జలాలను తోడుకుంటామంటే.. జలదోపిడీ అంటూ అసంబద్ధ ఆరోపణలకు దిగడం దారుణం. చిట్టచివరనున్న రాష్ట్రానికి కొన్ని ప్రత్యేక హక్కులు ఉంటాయి. సముద్రంలోకి వృధాగాపోయే నీటిని చివరనవున్న రాష్ట్రం వాడుకొనే హక్కువున్నది. గోదావరి నీరు సముద్రంలోకి పోయినా ఫర్వాలేదు కానీ, దిగువునున్న ఆంధ్రప్రదేశ్ మాత్రం వాడుకోవడానికి వీల్లేదన్నట్టుగా అడ్డగోలు వాదన చేస్తున్నారు బిఆర్ఎస్ నాయకులు. తెలంగాణకి అన్యాయం జరుగుతోందంటూ నీళ్ల రాజకీయం చేసి మరోసారి సెంటిమెంట్ రెచ్చగొట్టి రాజకీయం జుర్రుకోవాలని చూస్తున్నారు. గోదావరి వృధా జలాలు ఏపీకి తరలింపుపై జల రాజకీయాలు చేసి రాజకీయ లబ్ధి పొందాలన్న ధోరణి కనపడుతుంది. వారికి నీళ్లతో పంటలు పండించడమే కాదు, నీళ్ళతో రాజకీయ పంటలు పండించడం కూడా తెలిసిన ఉద్దండులు బిఆర్ ఎస్ నాయకులు. గోదావరి నీళ్ల తరలింపు అంశం రాజకీయాలు చేసి, తెలంగాణ ప్రజల్లో భావోద్వేగాలు, సెంటిమెంటును రెచ్చగొట్టి రాజకీయంగా బతకాలన్న దురాశతోనే నీటి నిప్పు రాజేస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులకు బావోద్వేగ, సెంటిమెంట్ లేకుండా వారికి పూటగడవదు. రాజకీయ మనుగడ లేదు. వారు సెంటిమెంట్‌ను రగిలించడమే లక్ష్యంగా జల రాజకీయం చేస్తున్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న జలాలనే బనకచర్ల తీసుకెళ్తుంటే.. తెలంగాణకు నష్టమేమిటో అర్థం కాదు. తెలంగాణలో గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద మేడిగడ్డ బ్యారేజ్, అన్నారం బ్యారేజ్, సుందిళ్ల బ్యారేజ్ కట్టారు. మహారాష్ట్రలో పుట్టిన గోదావరి తెలంగాణలోని బాసర, మంథని, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం మీదుగా ఆంధ్రప్రదేశ్‌కి చేరుతుంది. భద్రాచలం దాటిన తరువాత ఇక ఆ నీరంతా రాజమండ్రి, అంతర్వేది మీదుగా సముద్రంలో కలుస్తుంది. ఏపీలో గోదావరిపై ధవళేశ్వరం వద్ద మాత్రమే బరాజ్ ఉంది. ప్రస్తుతం పోలవరం నిర్మాణంలో వున్నది. రాయలసీమ రైతుల అవసరాల దృష్ట్యా గోదావరి నీళ్లు తరలించడం ద్వారా పల్నాడు, రాయలసీమ, వెలిగొండ, ప్రకాశం జిల్లాల సాగునీటి కష్టాలు తీర్చి రాయలసీమను కరువురక్కసి నుండి కాపాడనున్నది బనకచర్ల ప్రాజెక్టు.

బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రం తెలంగాణకు ఎటువంటి నష్టమూలేదు. సముద్రంలోకి వృధాగా పోతున్న వరద నీటిని మాత్రమే తరలిస్తామని ఏపీ ప్రభుత్వం చెబుతుంది. కానీ రాజకీయ దురుద్దేశంతో ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని బిఆర్ ఎస్ నాయకులు కేంద్రానికి ఫిర్యాదులు చేస్తున్నారు. అసంబద్ధంగా వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు ఎన్నడూ వ్యతిరేకించలేదు. అయినా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడుకొన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు బతకనేర్చిన బిఆర్ఎస్ నాయకులు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై జరుగుతున్న విచారణను డైవర్ట్ చేసేందుకే బిఆర్ఎస్ నేతలు బనకచర్ల ప్రాజెక్టుపై విషం కక్కుతున్నారు. సముద్రంలో కలుస్తున్న 3వేల టీఎంసీలో 200 టీఎంసీ ఏపీ తీసుకొంటే తెలంగాణకు వచ్చిన నష్టమేమిటో అర్థం కావడం లేదు. 2019లో జగన్-కేసీఆర్ ఇద్దరు సీఎంలు హైదారాబాద్ ప్రగతిభవన్‌లో సమావేశమై శాలువాలు కప్పుకొన్నారు, స్వీట్లు తినిపించుకొన్నారు. అపూర్వ సహోదరులుగా ఏపీ ప్రజలకు ప్రయోజనం కలిగించేలా అన్నీ అంశాల్లో ఇచ్చి పుచ్చుకొనే ధోరణితో వ్యవహరిస్తామని ఆదర్శాలు వల్లించారు. వృధాగా పోతున్న గోదావరి నీటిని కృష్ణానదికి తరలించి రెండు రాష్ట్రాల్లో ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని ప్రకటించారు. కృష్ణానదిలో తగినంత నీరు లేనందున గోదావరి జలాలను కృష్ణానదికి తరలించి రెండు రాష్ట్రాలను సస్యశ్యామలం చేస్తామని ఇద్దరూ జల కథలు చెప్పారు. పరస్పర సహకారంతో అద్భుత అభివృద్ధికి బాటలు వేస్తామని బులిపించారు. నాడు కేసీఆర్ చెప్పిన ఆదర్శాలు, జలకథలు ఏమైయినాయో బిఆర్ఎస్ నాయకుడు హరీష్‌రావు చెప్పాలి. మీరు నిర్మించిన కాళేశ్వరం అవినీతి నుంచి తెలంగాణ ప్రజల దృష్టి మళ్లించేందుకు ఏపీ గోదావరి జలాల దోపిడీ, తెలంగాణకు నష్టమంటూ జల రాజకీయాలు చేసి మరోసారి సెంటిమెంట్ రెచ్చగొట్టి రాజకీయంగా బతకడానికి బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. జల పంపకాలు, ప్రాజెక్టుల నిర్మాణాలు విషయంలో రాజకీయాలు చేసి సెంటిమెంట్ రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలన్న ధోరణి కనపడుతుంది. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి జలాల్లో 1000 టీఎంసీని అనుసంధానం ద్వారా మళ్లిస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందుతుందని కేసీఆర్ చెప్పిన మాటలను ఇప్పుడు బిఆర్ఎస్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారో సమాధానం చెప్పాలి. రాజకీయ మనుగడ కోసమే ఆ రెండింటినీ వారు ఆరనివ్వడం లేదు.

- నీరుకొండ ప్రసాద్

# జగన్ ప్రచారోన్మాదం..

# రెండు ప్రాణాలు బలి

- గతేడాది చనిపోయిన వ్యక్తి కుటుంబానికి పరామర్శ పేరుతో రచ్చ
- బెట్టింగ్‌లో నష్టపోయి ఆత్మహత్య చేసుకుంటే రాజకీయ రంగు
- జగన్ కాన్వాయ్ వెంట వస్తున్న వాహనం ఢీకొని దళితుడికి తీవ్రగాయాలు
- పట్టించుకోకుండా వెళ్లిపోయిన సైకో బ్యాచ్
- స్థానికులు స్పందించి ఆసుపత్రికి తరలించినా దక్కని ప్రాణం
- సత్తెనపల్లిలో సొమ్మసిల్లి మరో యువకుడు మృతి
- ఇద్దరు చనిపోయినా పట్టించుకోకుండానే సాగిన జగన్ పర్యటన
- రెచ్చగొట్టే ప్లకార్డులతో వైసీపీ మూకల వీరంగం








రోడ్డు పక్కగా బైక్ పై వెళ్తున్న దంపతుల చేతిలో ఫోన్ లాక్కుని పరారయింది.

పల్నాడు (చైతన్యరథం): జగన్ పర్యటన అంటే రక్తమైనా చిందాలి, ప్రాణమైనా పోవాలి. లేదంటే జగన్ సైకోయిజం శాంతించదు. తాజాగా పరామర్శ పేరుతో పల్నాడు జిల్లాలో జగన్ చేసిన రచ్చ రెండు నిండు ప్రాణాలను బలితీసుకుంది.

సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్లలో గతేడాది వైసీపీ ఉపసర్పంచి నాగమల్లేశ్వరరావు ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌లో అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కూటమి ప్రభుత్వం రాకముందే అతడు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వ వేధింపుల వల్లే అని చెబుతూ జగన్.. పోలీసుల ఆంక్షలు లెక్కచేయకుండా మందీమార్బలంతో పరామర్శకు బయలుదేరాడు. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే జరిగిన ఆత్మహత్యకు.. రెడ్‌బుక్ రాజ్యాంగం అని రంగు పులిమేసి శవయాత్రకు బయలుదేరాడు.

ఈ క్రమంలో గుంటూరు సమీపంలో జగన్ కాన్వాయ్ వెంట వస్తున్న వైసీపీ నాయకుల వాహనం ఢీ కొని ఒకరు, సత్తెనపల్లిలో ఊపిరాడక సొమ్మసిల్లి మరొకరు మృతి చెందారు. ఇద్దరు చనిపోయారు యాత్ర ఆపేద్దామని కొందరు నేతలు చెప్పినా జగన్ వినకుండా మొండిగా ముందుకే కదిలారు. చస్తే చచ్చారు, ఎంతో కొంత పడేద్దాంలే యాత్ర ఆపేది లేదంటూ జగన్ చెప్పటంతో ఖంగుతిన్న నేతలు మౌనం వహించారు. పరామర్శకు మరో రెండు శవాలు దొరికాయనే పైశాచినాందంతో అత్యంత దుర్మార్గంగా తన పర్యటన కొనసాగించారు.

## అడుగడుగునా నిబంధనల ఉల్లంఘన

గతంలో పొదిలి, రాప్తాడు అనుభవాల దృష్ట్యా పల్నాడు జిల్లా పోలీసులు రెంటపాళ్లలో జగన్ పర్యటనకు అనుమతే ఇవ్వలేదు. అయితే పదేపదే వినతులు రావడంతో ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చారు. జగన్ ఎస్కార్ట్ వాహనాలకు అదనంగా ఓ మూడు వాహనాలు,వంద మందితో జగన్ రెంటపాళ్ల లో పర్యటించేందుకు పోలీసులు అనుమతించారు. అయితే పోలీసుల ఆంక్షలు జగన్ టూర్‌లో ఉక్కడా కనిపించలేదు. చట్టాలను ఏమాత్రం లెక్కచేయని సైకో పార్టీ నేతలు డబ్బులు, మద్యం ఇచ్చి మరీ జనాలను వాహనాల్లో తరలించారు. ఈ పర్యటనలో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు అనుచిత, రెచ్చగొట్టే వ్యాఖ్య లతో కూడిన ప్లకార్డులు, పోస్టర్లను ప్రదర్శించారు. అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తూ పర్యటన కొనసాగింది.

## అనుమతి లేకున్నా జనాల తరలింపు

షెడ్యూల్ ప్రకారం ఉదయం 11 గంటలకే రెంటపాళ్ల చేరుకొని విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. కానీ, పల్నాడు జిల్లా పోలీసులు జగన్ ర్యాలీకి ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. కాన్వా యిలో 3 వాహనాలకు, 100 మందికి మాత్రమే అనుమతిస్తూ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. జగన్ తాడేపల్లి నివాసం నుంచి రోడ్డు మార్గంలోనే రెంటపాళ్ల బయల్దేరారు. అయితే గుంటూరు, సత్తెన పల్లితో పాటు మార్గ మధ్యలోని వివిధ ప్రాంతాల్లో వైసీపీ నాయకులు భారీ సంఖ్యలో వాహనాలతో హడావుడి చేశారు. పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ బలప్రదర్శనకు దిగారు. ఉదయం 11 గంటల కు రెంటపాళ్ల చేరుకోవాల్సిన జగన్ సాయంత్రం 5గంటలకు వచ్చారు. దారి పొడవునా అనుచిత వ్యాఖ్యలతో కూడిన పోస్టర్లు ప్రదర్శిస్తూ ఆ పార్టీ కార్యకర్తలు రెచ్చిపోయారు. మనకు ఎవరు అడ్డు వస్తారు, వస్తే తొక్కుకొంటూ వెళతాం.. ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించాం.. అంటూ రెచ్చగొట్టే ప్లకార్డుల తో గుంటూరు నుంచి రెంటపాళ్ల వరకు దారి పొడవునా వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. పోలీసులు పెద్ద ఎత్తున బందోస్తు ఏర్పాటు చేసినప్పటికీ.. వైసీపీ నాయకులు భారీగా జన సమీకరణ చేసి హంగామా చేశారు.

## ఇద్దరు చనిపోయినా..

ఈ క్రమంలో గుంటూరు నగరం సమీపంలోని ఏటుకూరు వద్ద లాల్‌పురం హైవేపై జగన్ కాన్వాయ్ వెంట ఉన్న నేతల వాహనం ఢీకొట్టడంతో వెంగళాయ పాలెం వాసి సింగయ్య(53) అనే దళితుడికి తీవ్రగా యాలయ్యాయి. కనీస మానవత్వం లేని వైసీపీ కార్యకర్తలు బాధితుడిని రోడ్డు పక్కన పడేసి వెళ్లి పోయారు. స్థానికులు స్పందించి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతిచెందాడు. దళితుడు, మాదిగ కులానికి చెందిన ఆ నిస్సహాయ వృద్ధుడు, సరైన సమయంలో వైద్యసహాయం అందక ప్రాణాలు విడిచాడు. జగన్ కాన్వాయ్‌లో అంబులెన్స్ ఉండి కూడా, ఒక్క నిమిషం కూడా ఆపి ఆసుపత్రికి పంపించే కనీస మానవత్వం చూపకపోవడం దారుణం. కాస్తంత ఆలస్యం చేయకుండా సహాయం అంది ఉంటే, ఆ ప్రాణం నిలిచేదేమో. రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న ఆ వృద్ధుడు.. తీవ్ర గాయాలతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటే... కనీసం ఒక్క చూపు కూడా చూడకుండా, ఒక్క క్షణం కూడా ఆగి ఏమయిందో తెలుసుకోకుండా తమకు ఏమీ పట్టనట్లు వెళ్లిపోయిన జగన్‌కి, వైసీపీ నాయకులకు మానవత్వం అనేది లేదా? మనుషుల ప్రాణాలు అంత విలువలేనివిగా కనిపిస్తున్నాయా.

సత్తెనపల్లిలో మరో యువకుడు మృతి చెందాడు. ర్యాలీలో సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద జరిగిన తోపులాటలో సత్తెనపల్లి ఆటోనగర్‌కు చెందిన పాపసాని జయవర్ధన్రెడ్డి (30) సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే అతన్ని స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు.

## స్థానికుల్లో భయాందోళనలు

పల్నాడు మీద దండయాత్ర చేస్తున్న సైకోలను చూసి స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సత్తెనపల్లిలో వైసీపీ నేతలు తరలించుకొచ్చిన సైకోలు విచ్చలవిడి చేష్టలకు పాల్పడ్డారు. గంజాయి మత్తులో ఒక నీచుడు నడిరోడ్డులో బట్టలు విప్పుకుని తిరుగుతూ స్థానికులను భయాందోళనలకు గురిచేశాడు. మహిళలను వెనుక తాకుతూ, మీదపడి తోసుకొంటూ సెల్ఫీలు తీసుకుంటూ మరికొందరు వికృతానందం పొందారు. మరో దొంగల ముఠా రోడ్డు పక్కగా బైక్ పై వెళ్తున్న దంపతుల చేతిలో ఫోన్ లాక్కుని పరారయింది.





## జగన్ వల్లే ఆత్మహత్య

వైసీపీ పాలనలో గ్రామంలో హవా కొనసాగించిన నాగమల్లేశ్వరరావు 2024లోనూ వైసీపీ అధికారంలోకి వస్తుందని రూ.2 కోట్లకు పైగా బెట్టింగులు పెట్టారు. లెక్కింపు రోజు జూన్ 4న అల్లర్లకు పాల్పడేవారిని పోలీసులు బైండోవర్ చేశారు. అందులో భాగంగా నాగమల్లేశ్వరరావును స్టేషన్లో ఉంచి తర్వాత వదిలేశారు. వైసీపీ ఓడిపోవడం.. బెట్టింగుల్లో పెట్టిన సొమ్ము పూర్తిగా పోగొట్టుకోవడంతో అప్పుల వాళ్ల ఒత్తిళ్లు ఎక్కువై గుంటూరులోని సోదరుని ఇంటికి వెళ్లాడు. జూన్ 6న గుంటూరు నుంచి రెంటపాళ్లకు వస్తూ మార్గమధ్యలో మేడికొండూరు వద్ద పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పొందుతూ జూన్ జూన్ 9న మరణించాడు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత సొంతూరుకు రాని వ్యక్తిని పోలీసులు ఎలా వేధిస్తారని స్థానికులు చెబుతున్నా వైసీపీ రాజకీయం చేస్తుండటం గమనార్హం. తామే గెలుస్తున్నామని ఎన్నికల సమయంలో జగన్ పదేపదే చెప్పడంతో ఆయన మాటలు నమ్మి నష్టపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని ఆత్మహత్యకు పరోక్షంగా కారణమైన జగన్ ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి రావడం పల్నాడు జిల్లాలో చర్చనీయాంశమైంది.

మొన్నటికి మొన్న పొదిలిలో వైసీపీ సైకో బ్యాచ్ మహిళలు, పోలీసులపై రాళ్లతో దాడి చేసింది. దీంతో చాలామందికి గాయాలై తలలు పగిలాయి. తాజా శవయాత్రలో సైకో పంతం, ప్రచార పిచ్చి కారణంగా రెండు ప్రాణాలు బలయ్యాయి. ఇప్పుడు వీరిద్దరి శవాలతో జగన్ మళ్లీ పరామర్శ పేరుతో రాజకీయం చేస్తాడు. ఎన్నాళ్లీ శవరాజకీయాలు జగన్ రెడ్డీ!

## నాగమల్లేశ్వరరావు కుటుంబానికి తీవ్ర నిరాశ

పరామర్శకు జగన్ వచ్చి తమకు ఎంతోకొంత ఆర్థికసాయం చేస్తారనుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు నిరాశే మిగిలింది. పది నిమిషాలు పరామర్శించి విగ్రహం ప్రారంభించి జగన్ చేతులు దులుపేసుకుని వెళ్లిపోయాడు. నాగ మల్లేశ్వర రావు కుటుంబానికి రూ.5 కోట్ల ఆర్థిక సాయాన్ని జగన్ ప్రకటిస్తారని వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం చేశాయి. చివరికి ఒక్క రూపాయి కూడా సాయాన్ని ప్రకటించకుండా జగన్ వెనుదిరిగాడు. జగన్ ఇచ్చే డబ్బులతో కొడుకు చేసిన అప్పులు తీర్చుకోవచ్చు అని ఆశపడ్డ నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు నిరాశే మిగిలింది.

చైతన్యరథం

# బెట్టింగులు వేయించి చంపావ్

## ఇదే నిజం..వాస్తవం..ఆ పాపం నీదే జగన్‌రెడ్డి

- ❑ చనిపోయిన సమయంలో ఆపద్ధర్మ సీఎం మీరేగా
- ❑ వై నాట్ 175 అని కార్యకర్తల ప్రాణాలు తీశారు
- ❑ నాగమల్లేష్ భార్య, పిల్లలను పరామర్శించలేదేం
- ❑ బెట్టింగ్ కింగ్‌ను తమ్ముడు అనడం అవివేకం
- ❑ ఆయనపైనా గతంలో కేసులు ఉన్నాయి..
- ❑ దోచుకున్న డబ్బు వెదజల్లి ఓదార్పు యాత్ర
- ❑ గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లకు పరామర్శలా?
- ❑ నేరస్థులంటే వల్లమాలిన ప్రేమ..అందుకేనా
- ❑ మద్యం కుంభకోణం నుంచి డైవర్టుకు డ్రామాలు
- ❑ కసిరెడ్డి అరెస్టు అయితే పరామర్శించలేదెందుకు?
- ❑ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): జగన్ చేసింది ఒక విచిత్రమైన ఓదార్పు యాత్ర..బెట్టింగ్ కింగ్ నాగమల్లేశ్వరరావును తమ్ముడు అనడం అవివేకం..తాడేపల్లి ప్యాలెస్ వేదికగా బెట్టింగులు వేయిం చి కార్యకర్తల ప్రాణాలు తీశారు.. ఎంతో మంది అప్పులపాలై గుంటూరులో తలదాచుకుంటున్నారు.. ఇదే నిజం..ఆ పాపం నీదే జగన్‌రెడ్డి అని పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమె త్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విలేకరుల సమా వేశంలో ఆయన జగన్‌రెడ్డి ఉన్మాద వైఖరిని ఎండగట్టారు. జగన్‌రె డ్డి పరామర్శ పేరుతో చేస్తున్న కుట్రలు, అసలు వాస్తవాలను ప్రజ లకు వివరించి చెప్పారు. జగన్ ఓదార్పుయాత్ర పనికిరాని యాత్ర. నాగమల్లేశ్వరరావు తండ్రిని పరామర్శిం చేందుకు చేసిన ఓదార్పు యాత్రకు ఖర్చు చేసిందంతా తాడేపల్లి ప్యాలెస్ నుంచి వెళ్లిన డబ్బే. ఎన్నికలు ముగియగానే మధ్యవర్తిత్వం వహించిన నాగమల్లేశ్వర రావు దగ్గర ఉంచిన డబ్బు గెలిచిన వారికి ఇచ్చివేయాలి..ఆ డబ్బు ఖర్చు అయిపోవడంతో దిక్కు తోచని స్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డా డన్నది నిజం. నాగమల్లేశ్వరరావు చావుకు జగనే కారకుడు అనవ చ్చు. వై నాట్ 175 అని పదే పదే చెప్పడంతో నిజంగానే 175తో గెలుస్తాడని భావించి బెట్టింగ్ వేసి జీవితాన్ని అంతం చేసుకు న్నాడని వివరించారు.

**అప్పుడు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉంది మీరేగా...**

గత ఏడాది ఏప్రిల్ నెలలో ఎన్నికల కౌంటింగ్ జరిగినప్పుడు ఆ పార్టీ కార్యకర్త కొర్లకుంట నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. జగన్ ఒక ఏడాది రెండు నెలల తర్వాత ఓదార్చడానికి ఓదార్పు యాత్ర పేరిట బయలుదేరాడు. ఓదార్పు యాత్ర పేరిట చేసిన ఈ యాత్రలో విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెట్టి అతనికి ఉన్న అవినీతి సంపదను ఒకసారి బహిర్గత పరుచుకున్నారు. తన వద్ద ఉండిన అవినీతి సొమ్ముతో తాను జనాన్ని మాయ చేయగలను, జనాన్ని సే కరించగలను అని నిరూపించుకున్నాడు..ఇది నిజమైన యాత్ర కాదు. నిజమైన యాత్ర అంటే చనిపోయిన వెంటనే పలికరించ డానికి వెళ్లడాన్ని నిజమైన యాత్ర అంటారు. ఖాళీగా ఉన్నప్పుడు వెళ్లి పలకరించేది నిజమైన ఓదార్పు యాత్ర అవదు. నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకునే నాటికి చంద్రబాబు సీఎం పదవి చేప ట్టలేదు. జగనే ఆపద్ధపు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నాలుగవ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఐదవ తేదీన అతను పురుగుల మం దు తాగాడు. ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ 9వ తేదీన మృతిచెందాడు.

ఎఫ్ఐఆర్ కూడా ఉంది. క్రైమ్ నెంబర్ 126 /20 24తో ఉంది. సత్తెనపల్లి టౌన్ స్టేషన్‌లో నమోదైంది. అంటే చంద్ర బాబు సీఎం కాకముందే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. ఈ విషయం జగన్‌కు తెలియకపోతే జగన్ పక్కనున్న అంబటి రాంబా బును అయినా అడిగి తెలుసుకోవచ్చు కదా. ఏ నేరం చేశాడని దేవినేని అవినాష్ మీద కేసు వేశారు? ఏ నేరం చేశాడని అప్పిరెడ్డి మీద కేసు వేశారు? ఏ నేరం చేశాడని సజ్జల మీద కేసు నమోదు చేశారని ప్రశ్నిస్తున్న జగన్.. ఏ నేరం చేశాడని కసిరెడ్డిని అరెస్టు చేశారని అడగరెందుకు? మద్యం కేసులో ఇరుక్కున్నాడనా? బాలా జీని, శ్రీధర్‌రెడ్డిని, చాణిక్యను ఎందుకు అరెస్ట్ చేశారని అడగరేం? మద్యంతో లింకులు ఉన్నాయనా? మద్యం కేసు ఎంత వేడిగా ఉం దో జగన్‌కు తెలుసు.. అందుకే మద్యం కేసుల నిందితుల గురించి మాట్లాడరని తెలిపారు.

**మద్యం కుంభకోణం నుంచి పక్కదారి పట్టించేందుకు...**

జగన్ హయాంలో జరిగిన వేలాదికోట్ల మద్యం కుంభకోణంపై సీట్ దర్యాప్తు చేస్తోంది. ఈ దర్యాప్తులో వైసీపీ నాయకులు అరెస్టు అవుతున్నారు. దేశమంతా అరెస్టు అవుతున్న నాయకుల వైపు చూ స్తోంది. రేపు ఎవరు? రేపు ఎవరు? అని జనం ఆసక్తిగా చూస్తు న్నారు. జనం నుంచి దృష్టిని మరల్చడానికి ఓదార్పు యాత్రలు చేపడుతున్నారు. ఈ యాత్ర అయ్యాక మరో యాత్ర పెడతారు. ఎన్ని కోట్లయినా ఖర్చు పెడతాడు. ఈ యాత్రలకు వెచ్చించిన ప్రతి రూపాయి తాడేపల్లి ప్యాలెస్ నుండే వెళ్లింది. ఏ కార్యకర్త తన సొంత డబ్బు ఖర్చు పెట్టుకోలేదు.. జగన్‌ను నమ్మి ఎవరు పరామ ర్శకు రాలేదు. జగన్ అవినీతి సొమ్మును ఇలా పరామర్శలకు వెచ్చి స్తున్నాడు.

**నాగమల్లేశ్వరరావు భార్య, పిల్లలను పరామర్శించరా?**

చనిపోయిన నాగమల్లేశ్వరరావు భార్య, ఇద్దరు పిల్లలు చెడు వ్యసనాలతో విసిగి వేసారి అతన్ని వదిలి వెళ్లిపోయినట్లు తెలు స్తోంది. భర్త చనిపోయిన రోజునే అత్తింటి వారితో గొడవపడింది. ఆమెను ఇంటి నుంచి తరిమేశారు. భయపడి గుంటూరులో తల దాచుకుంది. అక్కడే ఆమె ఇద్దరు పిల్లలను చదివించుకుంటోంది. జగన్ వారిని పరామర్శించాలి. అయ్యో నావల్ల దిక్కులేని వార య్యారే అని జగన్ నాగమల్లేశ్వరరావు భార్య, ఆమె పిల్లలను ఓదార్చాలి. మీ మీద పడుతున్న పడుతున్న బురదను కడుక్కోవ డానికి మా తమ్ముడు నాగమల్లేశ్వరరావు అన్నాడు. మీ తమ్ముడికి నేరచరిత్ర ఉంది..రెండు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయన్న విషయం గ్రహించాలి.

**మళ్లీ కొరివితో తల గోక్కుంటారా?**

రెండేళ్లలో తిరిగి వస్తాం అని జగన్ అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అంత అమాయకులేమీ కాదు. ఐదేళ్ల పాటు మీ నరకాసుర పాలనను ప్రజలు చూశారు. మళ్లీ ఎవరైనా కొరివితో తల గోక్కుం టారా? మళ్లీ మిమ్మల్ని తెచ్చి పెట్టుకుంటారా? మీ ఐదేళ్ల పాలన అరాచక పరిపాలన.. ప్రజా వ్యతిరేక పాలన. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పాలించారు. అవినీతి పాలన చేశారు. ఏడాది నుంచి ప్రజలందరూ సుఖంగా ఉన్నారు. రాష్ట్రంలో ప్రజాసామ్య యుతంగా పరిపాలన సాగుతోంది. రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగుతోంది. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు. నీ ఓదార్పు యాత్రకు వందలాది మందితో నీవు వెళ్లావు, పోలీ సులు మీకు ఎటువంటి ఆటంకం కలిగించలేదు. అది మా కూటమి ప్రభుత్వపు నిజాయితీ. 100 మంది మాత్రమే వెళ్లాలి, మూడు కార్లు మాత్రమే అనుమతి అని నిబంధన పెట్టినప్పటికీ.. సడలింపునిచ్చారని గుర్తుచేశారు.

**కూటమి పాలనను మెచ్చుకుంటున్నారు**

చంద్రబాబు పరిపాలననే అందరూ ఆహ్వానిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు. తల్లికి వందనం, మెగా డీఎస్సీ, 4వేల రూపాయలు పెన్షన్, అన్న క్యాంటీన్లపై ప్రజలు సంతోషపడుతున్నారు. వచ్చే నెలలో మెగా డీఎస్సీ పూర్తవు తుంది. అన్నదాత సుఖీభవ కూడా రాబోతోంది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించబోతు న్నాం. అన్ని వాగ్దానాలు నెరవేర్చే దిశలో కూటమి ప్రభుత్వం ఉంది. ఆయన పరిపాలనకు మీ పరిపాలనకు హస్తి మస్కాంతర మంత తేడా ఉంటుంది. చనిపోయిన వ్యక్తి గురించి చెడుగా చెప్పకూడదు కానీ చెప్పక తప్పడంలేదు.

చనిపోయిన నాగమల్లే శ్వరరావు దేవుడని చెబుతున్నావు..ఆయనకు నేర చరిత్ర ఉంది. ఎస్సీ, ఎస్టీ కేసులు ఉన్నాయి. రెండు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. మంత్రి రాంబాబు ఎస్సీ, ఎస్టీ కేసు తీయించాడు. ఛార్జిషీట్ వేసే టప్పుడు తాడేపల్లి నుంచి కబురు వెళ్లడంతో జగన్ కలుగజేసు కోవడంతో ఆ కేసు పక్కన పెట్టించింది నిజం కాదా? జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే నాగమల్లేశ్వరరావు బెట్టింగ్ వేసేవాడా? కాదా? అని ఎవరినైనా పంపి ఎంక్వైరీ చేయించాలి. నేటికి కూడా అత ను కొందరికి బెట్టింగ్ డబ్బులు కట్టాల్సి ఉంది..జగన్ కడతారా? తెనాలి, పొదిలిలలో నేరస్థులను ఓదార్చడానికి వెళ్లారు.. జగన్ కు నేరస్థులంటే వల్లమాలిన ప్రేమ. నేరం చేసిన వారిని అక్కున చేర్చుకుంటాడని మండిపడ్డారు.

## చెవిరెడ్డికి 1 వరకు రిమాండ్



అమరావతి (చైతన్యరథం): మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి వైసీపీ కీలక నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. చెవిరెడ్డితో పాటు వెంకటేష్ నాయుడుకు కూడా జులై 1వ తేదీ వరకు రిమాండ్ విధించింది. అంతకు ముందు సిట్ అధికారులు ఆయన్ని మూడు గంటల పాటు విచారించారు. అయితే, సిట్ అధికారులు విచారణ చేసే సమయంలో సమాధానాలు చెప్పకుండా చెవిరెడ్డి ఎదురు ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా చదువుకుని సంతకాలు చేయమని ఇచ్చిన డాక్యుమెంట్ లను చెవిరెడ్డి చించివేశారని సమాచారం.

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడులను ఏసీబీ కోర్టులో హాజరుపరచిన సిట్ అధికారులు దర్యాప్తు వీడియో ఫుటేజీని ఏసీబీ కోర్టులో సమర్పించారు. మద్యం కుంభకోణం కేసులో తాను విచారణకు సహకరిస్తానని చెప్పినా అరెస్టు చేశారని చెవిరెడ్డి న్యాయాధికారికి విన్నవించారు. విచారణ సమయంలో తాను చెప్పిన జవాబులు కాకుండా వారి సొంతానికి రాసుకున్నారని తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. చెవిరెడ్డికి రిమాండ్ విధించింది.

## పోలీసులపై అంబటి దురుసు ప్రవర్తన

పల్నాడు (చైతన్యరథం): పల్నాడు జిల్లాలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో మాజీ మంత్రి అంబటి రాంబాబు రెచ్చిపోయారు. అంబటి, అతని సోదరుడు మురళి కలిసి రోడ్డుపై అడ్డంగా పెట్టి ఉన్న బారికేడ్‌లు విసిరిపడేశారు. వీరిని అడ్డుకోబోయిన పోలీసులపై దౌర్జన్యంగా ప్రవర్తించారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా ఏకంగా పోలీసులకే అంబటి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆపై అంబటి సోదరులు బారికేడ్‌లు తొలగించి వైసీపీ కార్యకర్తలను ముందుకు పంపించారు.

కాగా.. జగన్ రెడ్డి పల్నాడు పర్యటన మొత్తం అరాచకాలు, దౌర్జన్యాలతో సాగింది. సత్తెన్నపల్లి పట్టణంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేసి అతడిని నెట్టివేయగా.. మరోవైపు ఆర్టీసీ బస్సుపై జెండా కర్రలతో దాడి చేశారు. జగన్ పల్నాడులోకి ప్రవేశించాక.. ఆయనతో పాటు వచ్చిన కార్యకర్తలు, కేడర్ వాహనాలను పల్నాడు వద్ద సరిహద్దుల్లో బారికేడ్లు పెట్టి పోలీసులు నిలిపివేశారు. అదే రోడ్డులో వస్తున్న అంబటి రాంబాబు, అతని సోదరుడు మురళి.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారిద్దరినీ పంపిస్తామని పోలీసులు చెప్పినప్పటికీ వినకుండా స్థానిక నేతలతో కలిసి సోదరులు ఇద్దరు బారికేడ్లను లాగిపడేస్తూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు.

నర్సరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావుకు పోలీసుల అంతు తేలుస్తాం అంటూ వార్నింగ్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం వైసీపీ చేపట్టిన వెన్నుపోటు దినోత్సవంలో కూడా గుంటూరు నగరంలో పట్టాభిపురం సీఐపై కూడా అంబటి రాంబాబు ఇదే విధంగా దురుసుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. పోలీసుల పట్ల అంబటి రాంబాబు ప్రవర్తిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## మద్యం ముడుపులు బిగ్‌బాస్‌కు చేర్చింది చెవిరెడ్డే

- తప్పు చేయకపోతే పారిపోయే ప్రయత్నాలెందుకు
- మోహిత్‌రెడ్డికి ఎమ్మెల్యే పులివర్తి కౌంటర్

అమరావతి (చైతన్యరథం): మద్యం కుంభకోణంలో వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తప్పుబడుతూ ఆయన తనయుడు మోహిత్ రెడ్డి చేసిన విమర్శలపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తండ్రీకొడుకులు డ్రామాలు ఆడుతున్నారని ఎక్స్ వేదికగా పులివర్తి విమర్శించారు. వైసీపీ హయాంలో పారదర్శకంగా మద్యం విధానం అమలు అయితే భయంతో మీ తండ్రి ఎందుకు బెంగళూరు నుంచి శ్రీలంకకు పారిపోయేందుకు ప్రయత్నించాడు.

డిస్టిలరీలు, మద్యం సరఫరా కంపెనీల నుంచి కొల్లగొట్టిన సొమ్ములో కొంత మొత్తాన్ని వైసీపీ అభ్యర్థులకు మీ తండ్రే తరలించాడు. సిట్ విచారణ చేస్తుంది, నిజాలు ఏంటో బయటపడతాయి. మద్యం ముడుపులు తరలించి బిగ్‌బాస్ ఖాతాకు చేర్చింది మీ తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డే. మీ తండ్రి ఏ తప్పు చేయకపోతే నిజాయతీగా చట్టం ముందుకు వచ్చి సమాధానం చెప్పొచ్చుగా, పారిపోవడం దేనికి? చంద్రబాబు ప్రభుత్వం పారదర్శకంగా పాలన సాగిస్తుంది కాబట్టే మీరు బరితెగించి ప్రభుత్వంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నా సహిస్తున్నామని పులివర్తి స్పష్టం చేశారు.

# పరామర్శల పేరుతో జగన్‌రెడ్డి కుతంత్రాలు

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు
- నాగమల్లేశ్వరరావు మృతికి ఆయనే కారణం
- జలవరుల మంత్రి నిమ్మల రామానాయుడు



మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే నాగమల్లేశ్వరరావు చనిపోతే..తామే కారణమని జగన్ అనడం ఆయన అవివేకానికి నిదర్శనమని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘా తం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కక్ష లు, కార్పణ్యాలు, కేసులు, వేధింపులే అధికం. అటువంటి పాల న నుంచి ప్రజలను కూటమి ప్రభుత్వం విముక్తి కలిగించింది. ఈ సంవత్సర కాలం ప్రజలు సంతోషంగా ఉన్నారు. రాజధాని, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం చేసుకుంటూ, స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుంటూ, రైల్వే జోన్‌ను సాధించుకుంటూ, రాష్ట్రాన్ని వదిలిపోయిన పరిశ్రమలు, పారిశ్రామిక వేత్తలను వెనక్కి రప్పిం చేందుకు ప్రయత్నిస్తూ, యువతకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యో గావకాశాలు కల్పిస్తూ, గుంతలమయమైన రోడ్లను పూడ్చు కుం టూ వస్తున్నాం. రాష్ట్రంలో ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించింది. సంక్షేమాన్ని గాలికొదిలేసింది. కూట మి ప్రభుత్వం వచ్చాక పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమ లు చేస్తున్నాం. ఏడాది కాలంలో విజయాలు సాధిస్తూ, ప్రశాంత వాతావరణంలో పయనిస్తుంటే పరామర్శల పేరిట అలజడులు సృష్టిస్తున్నాడు. బెట్టింగ్‌లో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిని పరామ ర్శించడానికి వెళ్లడం విడ్డూరం. జగన్ కాన్వాయ్‌లో ఒకరు చని పోయారు. మరొకరు గాయపడ్డారు..వారిని ఆసుపత్రికి కూడా తీసుకెళ్లలేదు..మానవత్వం లేని రాక్షసులు వైసీపీ నేతలు అని మండిపడ్డారు.

**పరామర్శకు డీజే పాటలతో వెళతారా?**

పరామర్శకు వెళ్లేటప్పుడు డీజే పాటలు, ఈలలు, డ్యాన్సు లు, గజమాలలు, తీన్ మార్లతో వెళతారా? ఇలా చేయడం ఎక్క డా చూడలేదు. పరామర్శలకు వెళ్లే వారు బాధాతప్త హృద యాలతో వెళతారు. అయితే జగన్ అందుకు విరుద్ధంగా "2029లో వైసీపీ వచ్చిన వెంటనే గంగమ్మ తల్లి జాతరలో వేట తలలు నరికినట్లు ఒక్కొక్కడిని రపా రపా నరుకుతాం" అనే ఫ్లెక్సీలు ప్రదర్శించడం దాడి చేయడానికే వస్తున్నట్లుంది. చనిపోయింది దళిత బిడ్డ అనే బాధ లేదు..దళిత బిడ్డ చనిపోతే వారికి కాస్త కూడా మానవత్వం లేదు. కాన్వాయ్‌ను ఆపి గాయ పడ్డ వ్యక్తిని అంబులెన్స్, ఇతర వాహనాల్లో ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడుతారు. అలా చేసే ఇంగిత జ్ఞానం జగన్‌కు, అత ని అనుచర గణానికి లేవు. ఇదేనా జగన్‌కు దళితులపై ఉన్న ప్రేమ? ఆయన అనుచరగణం దళితులకు ఇచ్చే గౌరవం? జగన్‌కు రాజకీయాల్లో ఉండే అర్హత లేదు. జగన్ ఎప్పుడు బెట్టింగ్, గం జాయి కేసులున్న వారిని పరామర్శిస్తుంటాడు. వైసీపీ ఉపసర్పంచ్ నాగమల్లేశ్వ రరావు చావుకు కూటమి ప్రభుత్వమే కారణం అనడం అన్యాయం. నాగమల్లేశ్వరరావుకు బెట్టింగ్ పిచ్చి ఉంది. ఆ బెట్టిం గ్‌లతో లక్షలాది రూపాయలు నష్టపోయాడని ఆ ఊరి వారంతా చెబుతున్నారు. సంవత్సరం క్రితం చనిపోయిన నాగమల్లేశ్వరరావు ఇప్పుడు గుర్తుకొచ్చాడా? 2024 జూన్‌లో పురుగులమందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోతే ఇప్పుడు పరామర్శలేమిటి? మద్యం మాఫియాను వెలుగులోకి తెచ్చాం. సాక్ష్యాధారాలు ఉన్నా యి. దోపిడీ, లూటీ చేసిన సొమ్మును కక్కిస్తాం. చేసిన దుర్మార్గా లను పక్కదోవ పట్టించడానికి అశాంతిని సృష్టిస్తున్నారు. గత ఎన్ని కల్లో జగన్‌కు ఉన్న మూడు నెంబర్లలో ఒక నెంబర్ ఎలా పోయిం దో.. భవిష్యత్తులో కూడా మరో నెంబర్ పోతుంది. రౌడీ మూకలు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుంది. లా అండ్ ఆర్డర్‌ను విఘాతం కలిస్తున్న వారిని వదిలేది లేదని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేసింది మేమే. హైదరాబాద్‌లో ఫ్యాక్షనిజాన్ని ఉక్కుపాదంతో అణ చివేసిన వారికి ఇక్కడి లా అండ్ ఆర్డర్ పెద్ద సమస్య కాదు. జగన్ రెడ్డి రూపంలో ఉన్న రౌడీయిజం, గూండాయిజాన్ని అణచివేస్తామని తెలిపారు.

# భారతదేశ వారసత్వ సంపద యోగా

- ప్రపంచస్థాయిలో మనకు ప్రత్యేక స్థానం
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- విజయవాడలో యోగా దినోత్సవ వేడుకలు
- గెలుపొందిన విజేతలకు బహుమతులు





విజయవాడ(చైతన్యరథం): భారతీయ వారసత్వ, సాంస్కృతిక సంపద యోగాను నేడు యావత్ ప్రపంచం అనుసరిస్తుందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక లకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 520 మంది పోటీల్లో పాల్గొనగా విజేతలుగా ఎంపికైన 193 మందికి బహు మతులు ప్రదానం చేశారు. అనంతరం జిల్లా అధికార యంత్రాం గాన్ని, విజేతలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని సూచించారు. ఇటీవల తాను బెర్లిన్‌కు పర్యాటక పర్యట నకు వెళ్లినప్పుడు అక్కడి ఇన్వెస్టర్లను ఆకర్షించే క్రమంలో ఏపీకి ఉన్న ప్రత్యేకతను వారు గుర్తించి సంబంధిత అంశంపై తనతో చర్చించారని తెలిపారు. 974 కి.మీల సుదీర్ఘ సముద్రతీరం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో యోగా, వెల్‌నెస్ సెంటర్లు వృద్ధి చేయాలని యూరోపియన్లు తనకు సూచించినట్లు మంత్రి వివరించారు. యోగాకు ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానముందన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే యోగాను జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కుని చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025ను ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తుందని వివరించారు. ఈ కార్యక్ర మంలో వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి, ఆయుష్ డైరెక్టర్ దినేష్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఇతర జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# వీఆర్వోతో కలిసి వైసీపీ నేతల భూ కబ్జా

- ప్రజావినతుల్లో బాధితురాలి ఫిర్యాదు
- న్యాయం చేయాలని వినతిపత్రం
- అర్జీలు స్వీకరించిన షరీఫ్, ఉండవల్లి శ్రీదేవి



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధ వారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు మహమ్మద్ షరీఫ్, మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్స న్ ఉండవల్లి శ్రీదేవి అర్జీలు స్వీకరించారు. తమ పూర్వీకుల నుంచి వచ్చిన సర్వే నెంబర్లు 202/5, 202/21, 202/22లోని భూము లను గత వైసీపీ ప్రభుత్వంలో వీఆర్వో శ్రీనునాయక్, వైసీపీ నాయకులు తులిసమ్మ, హేమశేఖర్ ఆక్రమించుకుని డీకేటీ పట్టా ను సృష్టించారని అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం గుట్టపల్లి గ్రామానికి చెందిన మద్దిపల్లు అక్కాయమ్మ ఫిర్యాదు చేసింది. దానిని ప్రశ్నించినందుకు తమపై దౌర్జన్యం చేస్తున్నారని, తమ భూమి తమకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

కొన్నేళ్లుగా సర్వే నెంబర్లు 264/2, 264/3లోని 1.68 ఎకరాల ఎ.డబ్ల్యు ల్యాండ్ భూమి సాగు చేసుకుంటున్నామని, తమ పేర్లపై పట్టాలు ఇప్పించి పట్టా పాసుపుస్తకాలు మంజూరు చేయా లని ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం బుడ్డపల్లి గ్రామానికి చెందిన బి.ఏడుకొండలు విజ్ఞప్తి చేశారు.

బేస్తవారిపేట జంక్షన్‌లో తనకు ఉన్న 10 సెంట్ల భూమికి తహసీల్దారు తొమ్మిది సెంట్లకు మాత్రమే సర్వే నెంబరు ఇచ్చి మరో సెంటుకు సర్వే నెంబర్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ప్రకా శం జిల్లా గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామానికి చెందిన సత్తినేని లక్ష్మమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. ఆ సెంటు భూమికి రూ.5లక్షలు ఇస్తానని బెదిరిస్తున్నాడని, ఆయనపై చర్యలు తీసు కుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

గత సంవత్సరం చల్ల నర్సిరెడ్డి, చల్ల పద్మ, చల్ల వెంకటరెడ్డి, చల్ల రవణ, చల్ల వెంకటేశ్వర్లు, చల్ల పాలంకమ్మ అనే వ్యక్తులు తనపై దాడి చేశారని ప్రకాశం జిల్లా త్రిపురాంతకం గ్రామానికి చెందిన జి.సుశీల తెలిపింది. త్రిపురాంతకం పోలీసుస్టేషన్‌లో కేసు తీసుకోకుండా పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఏలూరు నగరం శనివారంపేట గ్రామంలో ఉన్న సర్వే నెంబ రు 94/3లోని 92-00 చదరపు గజాల ఇంటి స్థలం పక్కన నివాసించే చెరుకునీడి రమేష్ కొంత భూమిని అక్రమించాడని కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలం అవనిగడ్డ గ్రామానికి చెందిన గుడిమెట్ల రాఘవయ్య ఫిర్యాదు చేశాడు. కొలతలకు వెళ్లిన వీఆ ర్వోను అడ్డుకుని గొడవ చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరారు.



తన తండ్రికి ప్రభుత్వం ఇప్పెంట పంచాయతీలో సర్వే నెం.1154లో 1.70 సెంట్లు, 1159లో 1.50 సెంట్ల డీకేటీ భూమిని ఇవ్వగా వైసీపీ నాయకులు ఆంజనేయులు, వెంకట సుబ్బయ్య కబ్జా చేశారని కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలపల్లె గ్రామానికి చెందిన కాటిగాళ్ల సుధాకర్ ఫిర్యాదు చేశారు. ఆ విషయాన్ని అడిగితే చంపుతామని దాడి చేశారు.. వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుని తనకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

తనకు పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామం పరిధిలో సర్వే నెంబరు 346/2లో ఉన్న 1-54 సెంట్ల భూమిని ఏపీ సీఆర్‌డీఏ ద్వారా అంగీకారం పొంది ప్లాట్లు విభ జించారని తూర్పుగోదావరి జిల్లా కరప మండలం వేళంగి గ్రామానికి చెందిన పాతూరి వీర్రాజు తెలిపారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం ఆ భూమిని వ్యవసాయ భూమిగా మార్చిందని, తనకు న్యాయం చేయాలని కోరారు.

చైతన్యరథం

# జగన్ స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలి

- వృద్ధుడనే మానవత్వం కూడా లేని రాక్షసులు
- కాన్వాయ్ ఢీకొట్టి ఆగకుండా వెళ్లడం దుర్మార్గం
- సింగయ్య మృతికి బాధ్యత వహించాల్సిందే
- మరణించిన ఏడాది తర్వాత పరామర్శలా?
- జగన్ వ్యాఖ్యలతోనే నాగమల్లేశ్వరావు ఆత్మహత్య
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలైందని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పల్నాడు పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలోని లాల్ పురం జాతీయ రహదారిపై జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని సింగయ్య అనే వృద్ధుడు మరణించారు. దీనిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ప్రకటన విడు దల చేశారు. మృతుని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైసీపీ నేతల నిర్లక్ష్యం, అహంకారం కారణంగానే సిం గయ్య దుర్మరణం పాలయ్యాడు.. జగన్ కాన్వాయ్ ఢీకొట్టగా సింగయ్యకు తీవ్రగాయాలయ్యాయి.. వైసీపీ నేతలెవరూ ఆస్ప త్రికి కూడా తీసుకెళ్లకుండా రోడ్డు పక్కనే వదిలేసి వెళ్లారు.. మానవత్వం మరచి వృద్ధుడనే కనికరం కూడా లేకుండా వైసీపీ శ్రేణులు ప్రవర్తించిన తీరు వారి అహంకారానికి నిదర్శనమన్నారు. స్థానికులు స్పందించి గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించినా ఫలితం లేకుండా పోయింది. వైసీపీ నేతలు సకాలంలో స్పందించి ఉంటే సింగయ్య ప్రాణాలతో బయటపడేవాడు. సింగయ్య మృతికి జగన్‌రెడ్డే పూర్తి బాధ్య త వహించాలని డిమాండ్ చేశారు.

**ఓటు బ్యాంకు రాజకీయాలు.. సానుభూతి కోసమే..**

సత్తెనపల్లికి చెందిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకోవ డానికి, అతని కుటుంబసభ్యులు అనాథలుగా మారడానికి నాడు జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే ముఖ్య కారణమని విమర్శించారు. ఎన్నికల ఫలితాలకు ముందు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని వై నాట్ 175 అంటూ నమ్మ బలకడంతో వేలాది మంది అమాయ క కార్యకర్తలు, బెట్టింగ్‌లు కాసి నిండా మునిగిపోయారని అన్నారు. అటువంటి వారిలో నాగమల్లేశ్వరరావు వంటి వారే కాక ఎందరో బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన ఏడాది తరువాత పరామర్శల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. సానుభూతి కోసం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ దాటని ఆయన.. ఇప్పుడు ప్రజలు, కార్యకర్తలు, పరామర్శలు గుర్తొచ్చాయని ఎద్దే వా చేశారు. కార్యకర్తలకు ఏనాడూ కనీస సహాయం చేయాలని జగన్‌రెడ్డి అనుకోలేదు.. కేవలం రాజకీయ అవసరాల కోసం కార్యకర్తలను పావులుగా వాడుకుంటున్నారు.. జగన్ మోసపు మాటలకు మరోసారి మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని హితవుపలికారు. ఖాళీ అవుతున్న వైసీపీని కాపాడుకోవడానికి డ్రామాలు ఆడుతున్నారు..జగన్ చేస్తున్నవి మోసపూరిత పరామర్శలు, మోసపూరిత వాగ్దానాలు.. వైసీపీ పార్టీనే ఒక మోసపూ రిత పార్టీ అని విమర్శించారు.

## పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ రాజశేఖర్**



తాడికొండ (చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ ఎస్.రాజశేఖర్ తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి ప్రభుత్వ గురుకుల పాఠశాల అయిన గుంటూరు జిల్లా తాడికొండలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గురుకుల పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఎస్.రాజశేఖర్ మాట్లాడుతూ...అనేక రంగాల్లో నిష్ణాతులైన వారిని ప్రపంచానికి అందించిన ఈ పాఠశాలను సందర్శించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో విద్యా రంగంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం పాఠశాల ఆవరణ మొత్తం పర్యటించాను.. అలాగే సిబ్బందితో చర్చించి పాఠశాల స్థితిగతులను తెలుసుకున్నానని తెలిపారు. తాను కూడా శ్రీశైలంలోని గురుకుల పాఠశాల విద్యార్థి కావడంతో... పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటిస్తూ వారితో మమేకం కావడం తనకు చాలా ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు వెంకట రమణ, డాక్టర్ మారుతి రాం గోపాల్ తో కలిసి మిగతా సభ్యుల సహకారంతో జరుగుతున్న పనులను ఛైర్మన్ సందర్శించారు. కన్నతల్లి వంటి గురుకుల పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషిని ఛైర్మన్ రాజశేఖర్ అభినందించారు. లైబ్రరీ బిల్డింగ్, కంప్యూటర్ ల్యాబ్ పూర్వ విద్యార్థుల సహాయంతో ఆధునీకరించారన్నారు. ఈ సందర్భంగా పిల్లల వసతి గృహం, సిమెంట్ రోడ్డు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం ఆయనకు సిబ్బంది వినతులు ఇచ్చారు. దీనిపై స్పందిస్తూ పాఠశాల అభివృద్ధికి సంబంధించి డిపార్ట్‌మెంట్ ఇంజినీర్లను అంచనాలు తయారు చేయమని కోరినట్లు ఛైర్మన్ తెలిపారు.

## సామాజిక సమస్యలపై ఉద్యోగ సంఘాలూ గళం విప్పాలి

**- మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు**



అమరావతి (చైతన్యరథం): ఉద్యోగ సంఘాలు సమాజాభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. పౌర సమస్యల పరిష్కారంలో ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా పని చేయాలన్నారు. ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను సచివాలయంలోని వారి కార్యాలయంలో బుధవారం కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ అభివృద్ధితో పాటుగా ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పారదర్శకమైన పనితీరుతో ఉద్యోగ సంఘానికి ప్రత్యేక గుర్తింపు సాధించేలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.కుమారేశ్వరన్, ప్రధానకార్యదర్శి బొడపాటి నరసింహులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రాజశేఖర్ గౌడ్, కోశాధికారి శ్రీలత, ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, బాలయ్య, సంయుక్త కార్యదర్శులు అజయ్ సింగ్, శ్రీధర్ రాయ్, జల్లి రమేశ్, కార్యవర్గ సభ్యులు అరుణకుమారి, చంద్రశేఖర్ రెడ్డి, రేణుక, బి.సుబ్బారావు పాల్గొన్నారు.

## కూటమి ఏడాది పాలన బీసీలకు స్వర్ణయుగం

- పెన్షన్లు, తల్లికి వందనంలో సింహభాగం బీసీలే
- నామినేటెడ్, స్థానిక సంస్థల్లో అగ్ర తాంబూలం
- నిధుల కేటాయింపులోనూ ప్రథమ ప్రాధాన్యం
- విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు
- ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జడ్.శివప్రసాద్




నెల్లూరు (చైతన్యరథం): కూటమి ఏడాది పాలన బీసీలకు స్వర్ణ యుగం ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్, టీడీపీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జడ్.శివప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 12 గంట లకు శివప్రసాద్ ఆధ్వర్యంలో "ఏడాది కూటమి పాలనలో జరిగిన బీసీల అభివృద్ధి"పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బీసీ లపై దాడులు చేయాలంటే వణుకు పుట్టేలా బీసీ రక్షణ చట్టానికి కూటమి ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. 2025-26 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.47,457 కోట్లు బీసీల అభివృద్ధికి కేటాయించినట్లు చెప్పారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్య న్నపాత్రుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కేబినెట్‌లోని 8 మంది మం త్రులు, 38 మంది ఎమ్మెల్యేలు బీసీలేనని గుర్తుచేశారు. 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.3700 కోట్లు బీసీ కార్పొ రేషన్‌ల కోసం ఖర్చు చేసింది. నేటి కూటమి పాలనలో పెద్ద ఎత్తు న నిధులు కేటాయించింది. గత వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ లకు నిధులు, సబ్సిడీ రుణాలను రద్దు చేసి బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌లను 20 నుంచి 34 శాతం పెంచిన టీడీపీ..నేడు చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్‌ల అమలుకు తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు. చేతి వృత్తులపై ఆధారపడిన 4.2 లక్షల మంది పేద బీసీలకు ఆదరణ పథకం ద్వారా అత్యా ధునిక పరికరాలు అందించింది. నేడు ఆదరణ -3 పథకానికి ప్రతి ఏడాది రూ.1000 కోట్లు కేటాయిస్తోంది. గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయించింది కూటమి ప్రభు త్వం. స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. 20 లక్షల మంది మత్స్యకారుల ఉపాధి దెబ్బ తీసే జీవో 217ను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. "మత్స్య కారుల సేవలో " పథకం కింద వేట నిషేధకాల భృతి రూ.20 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని వివరించారు. దేవాలయాలలో నాయీ బ్రాహ్మణుల వేతనాలను రూ.25 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. వైసీపీ ప్రభుత్వ హయాం లో విశ్వవిద్యాలయాల్లో ఒకే సామాజికవర్గానికి చెందిన అధికా రు లు మాత్రమే వీసీలు, రిజిస్ట్రార్‌లు అవకాశాలు పొందారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు అవకాశాలు దక్కాయి. చేనేత రంగంపై ఉన్న జీఎస్టీను కూటమి ప్రభుత్వం రద్దు చేసిన విష యాన్ని గుర్తుచేశారు. అంతేగాక పవర్‌లూమ్స్‌కు 500 యూని ట్లు, హ్యాండ్ లూమ్స్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తుందని చెప్పారు.

***స్థానిక సంస్థల్లో బీసీలకు జగన్ అన్యాయం..***

స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లకు 10 శాతం కోత వేసి 16860 రాజ్యాంగబద్ధ పదవులు బీసీలకు దక్కకుండా చేశారు. బీసీ విద్యార్థులకు విదేశీ విద్య, స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్స్ దూరం చేశారు. 34 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళిం చారు. బీసీలకు 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశామని చెబుతున్న జగన్‌రెడ్డి ఒక్క కార్పొరేషన్‌కు కూడా ఒక రూపాయి కేటా యించలేదు. ఎన్‌బీసీఎఫ్‌డీసీ పథకాలకు రాష్ట్ర వాటా చెల్లించకుండా ప్రోత్సాహకాలను బీసీలకు దూరం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనా ర్టీ వర్గాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఫీజు కింద ఏడాదికి రూ.30 వేలు, పాకెట్ మనీ రూ.3 వేలు అందించే కార్పొరేట్ కళా శాలల పథకాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. బీసీలంటే వెను కబడిన వర్గాలే కాదు, దేశానికే వెన్నెముక లాంటి వారని గుర్తిం చిన ఏకైక పార్టీ తెలుగుదేశం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా, సూపర్ సిక్స్ అమలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సూపర్ సక్సెస్ అయిందని వివరించారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పి.ఎల్.రావు, మాజీ ఆప్కాబ్ ఛైర్మన్ పాల్ శెట్టి, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షుడు పముజుల ప్రదీప్, కంచి జ్ఞానేంద్ర, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి కొమరి గిరి విజయమ్మ, చేనేత నాయకులు ఆశం సురేష్, బీసీ సాధికార సమితుల నాయకులు పాల్గొన్నారు.

# అమెరికాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

## •పాల్గొన్న ప్రవాస భారతీయుల తల్లిదండ్రులు, మహిళలు, చిన్నారులు



వాషింగ్టన్(అమెరికా): ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం అని మన్నవ సుబ్బారావు అన్నారు. ఈ నెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో ప్రవాస భారతీయుల ఆధ్వర్యంలో యోగా అభ్యసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయుల తల్లిదండ్రులు యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమాన్ని భాను మాగులూరి సమన్వయ పరిచారు. మన్నవ మాట్లాడుతూ.. యోగా ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం. యోగా వ్యాయామం మాత్రమే కాదు.. మన జీవన విధానం. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో యోగాంధ్రను పెద్దఎత్తున చేపడుతున్నారన్నారు. ప్రతిఒక్కరు యోగాను తమజీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. భాను మాగులూరి మాట్లాడుతూ.. పెద్దలంతా తమ ఆరోగ్యాన్ని కాపాడుకొని తమ జీవిత అనుభవాలను భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం లక్ష్యం అని అన్నారు. యోగా సాధనలో చిన్నారులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండూరు సీతారామారావు, గోవన మోహనరావు, చెరుకూరి ఇందుశేఖర్, నంబూరి చంద్రనాథ్, బండితోపు సత్యనారాయణ, చిట్టెల సుబ్బారావు, బూర్ల రామకృష్ణ, వనపర్తి నాగిరెడ్డి, వనమా లక్ష్మీనారాయణ, చామర్తి శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది కూటమి పాలనలో ఎన్నో అద్భుతాలు సృష్టించాం

## •ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ఎన్నో అద్భుతాలు సృష్టించామని ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు అనేక పథకాలు అమలు చేసి రికార్డు నెలకొల్పినట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పష్టం చేశారు. పార్వతీపురం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమిష్టిగా అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేస్తూ అందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని వెల్లడించారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకంతో తల్లులు కళ్ళల్లో ఆనందం వెల్లువిరుస్తోందని తెలిపారు. చదువుకున్న పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ 13,000 చొప్పున తల్లులు ఖాతాల్లోకి మరో రెండు వేలు పాఠశాల అభివృద్ధికి విడుదల చేయడం గొప్ప విషయం అన్నారు. అది ముందుచూపు ఉన్న ముఖ్యమంత్రి సామర్థ్యానికి నిదర్శనమని వెల్లడించారు. నిన్న మొన్నటి వరకు హేళనగా మాట్లాడిన శాడిస్ట్ వైసిపి నాయకులకు ఇప్పుడు మాటలు రావడం లేదని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరామర్శ పేరుతో మరో రెండు ప్రాణాలు బలి తీసుకున్నాడు

## • జగన్‌రెడ్డిపై మండిపడ్డ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): శవ రాజకీయాల పిచ్చితో జగన్ మనుషుల ప్రాణాలు హరిస్తున్నాడని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్‌పై ఫైర్ అయ్యారు. రాజకీయ పరామర్శ యాత్ర చేపట్టి.. జగన్ మరో రెండు ప్రాణాలను బలితీసుకున్నాడన్నారు. చంపుతాం, నరుకుతామంటూ ప్రజల్ని హెచ్చరిస్తున్న ఉన్మాదులను వదులుతున్నాడంటూ దుయ్యబట్టారు. అంబటి రాంబాబు ఆంబోతులాగా బారికేడ్లను తోసేసి.. పోలీసులపై ఎగబడటం ఏంటని ప్రశ్నించారు. సత్తెనపల్లిలో వైసీపీ అల్లరిమూకల తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డారని చెప్పారు. జగన్ పరామర్శలకు వెళ్లారో.. లేక దౌర్జన్యాలు, దందాలకు వెళ్లారో అర్థం కావడం లేదని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. కులాల పేరిట రాజకీయం చేయడంలో జగన్ డిగ్రీ చేశాడని తెలిపారు. జగన్ కమ్మ సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టాలని జగన్ చూస్తున్నారని ఆరోపించారు. జగన్ చెబితేనే వైకాపాలోని కమ్మ నేతలు నోటికి అడ్డూ అదుపులేకుండా మాట్లాడుతున్నారని చెప్పారు. జగన్ రెడ్డికి కొత్తగా కమ్మ సామాజిక వర్గం నేతలపై ప్రేమ పుట్టుకు వచ్చిందన్నారు. నిమ్మగడ్డ రమేష్, ఏబీ వెంకటేశ్వరరావుపై వేధింపులను జగన్ మరిచిపోయావా.. అంటూ ప్రశ్నించారు. అమరావతిని కమ్మరావతి అని సాక్షి, సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారని, జగన్ కాకమ్మ కబుర్లు వినే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు, కమ్మ సామాజికవర్గం లేదంటూ ఆయన పేర్కొన్నారు.

# తల్లికివందనం పథకం విజయవంతంపై వైసీపీ జీర్ణించుకోలేకపోతుంది

## • జగన్‌రెడ్డి దుష్ప్రచారంపై మండిపడ్డ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

రాష్ట్రంలో తల్లికి వందనం పథకం అమలు విజయవంతం కావడంతో వైసీపీ నేతలు జీర్ణించుకోలేకున్నారని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన ఈ పథకం ద్వారా ఒకేరోజు పదివేల కోట్లకు పైగా అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయడం రికార్డు అని అన్నారు. ఎన్ని కలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఎంతమంది చదువుకుంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పేరిట డబ్బులు జమచేసి పిల్లల చదువుకు ఆస రాగా నిలిచారన్నారు. సమావేశంలో పలు వురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధిం చాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఆల్‌ఆంధ్రా రోడ్డు మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరిన్ని ఎంజేపీ స్కూళ్లు ఏర్పాటు

## •రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

## •వచ్చే ఏడాది జూనియర్ కళాశాలగా జమ్మి దేవి 'ఎంజేపీ' అప్ గ్రేడ్



ఎల్.కోట/విజయనగరం : రాష్ట్రంలో బీసీ గురుకుల పాఠశాలలకున్న డిమాండ్ రీత్యా మరిన్ని ఎంజేపీ స్కూళ్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి జమ్మాదేవి పేట ఎంజేపీ బీసీ బాలికల గురుకుల పాఠశాలను అప్ గ్రేడ్ చేయనున్నట్లు వెల్లడించారు. విజయనగరం జిల్లా ఎల్ కోట మండలంలో ఉన్న జమ్మాదేవి పేట గ్రామంలో ఉన్న ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారితో కలిసి పరిశీలించారు. గురుకుల పాఠశాలలోని తరగతి గదులు, విశ్రాంతి గదులు, ల్యాబ్, లైబ్రరీ, మరుగుదొడ్లను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థినులతో మంత్రి సవిత ముచ్చటించారు. విద్యా మిత్ర కిట్లు అందరికీ అందాయా... సన్న బియ్యంతో భోజనం పెడుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. పదో తరగతి ఫలితాల్లో వుంది శాతం ఫలితాలు సాధించడంపై ఉపాధ్యాయ సిబ్బందిని మంత్రి అభినందించారు. గురుకులం నిర్వహణపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వచ్చే విద్యా సంవత్సరం నాటికి జమ్మాదేవి పేట ఎంజేపీ పాఠశాలను జూనియర్ కళాశాలగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎంజేపీ స్కూళ్లకు ఉన్న డిమాండ్ దృష్ట్యా మరిన్ని గురుకులాల ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు. అనంతరం పలువురు విద్యార్థినులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారితో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి నిత్యావసర సరుకులు అందేలా చూడాలి : జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు జీసీసీ.డి.ఆర్ డిపోను రాష్ట్ర జీసీసీ ఛైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజలకు డి.ఆర్.డిపోలు నిత్యం అందుబాటులో ఉండాలని, నిత్యావసర సరుకులు ప్రజలకు కావలసిన ప్రతివస్తువు సౌలభ్యంగా వస్తువులు అందేలా చూడాలన్నారు. నెలకు ఒకటవ తారీకు నుండి పదిహేను రోజులు సరఫరా చేయడానికి డిపోలో ఉన్న ప్రజకు నిత్యావసర సరుకులు అందించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి రోజు డిపో తెరిచి ఉంచేలా చూడాలన్నారు. అలాగే రెషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కావలసిన సరుకులు అందించాలని నిత్యావసర సరుకులు డిపోలో నిత్యం ఉండేలా చూడాలని ప్రతి వస్తువుకు ఇన్వాయిస్ ఉండాలని ప్రతి రోజు సెల్ చేసిన సరుకు రిజిస్టార్‌లో నమోదు చేయాలనీ శ్రావణ్ కుమార్ అన్నారు.

# తల్లికి వందనంపై వైసీపీ దిగజారుడు ఆరోపణలు... మండిపడ్డ గౌతు శిరీష

పలాస (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం 'తల్లికి వందనం' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేసిందని, అయితే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది తగదని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఈ పథకంపై వైసీపీ దిగజారుడు ఆరోపణలు చేస్తోందని, తల్లికి గౌరవం ఇవ్వలేని మాజీ సీఎం నేడు ఈ కార్యక్రమంపై అవాస్తవాలు పేర్కొనడం సిగ్గుచేటన్నారు. వైసీపీ పాలనలో ఇంటిలో ఒకరికి మాత్రమే రూ.13 వేలు ఇచ్చారని, మిగిలిన రూ.2 వేలు అప్పటి సీఎం జగన్ ఖాతాలోకి వెళ్లిపోయాయా అని ప్రశ్నించారు. జగన్ పాలనలో కేవలం 42 వేల మందికి అమ్మఒడి పడితే తల్లికి వందనం కింద 67.27 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. తల్లుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, ఓర్వలేక ఆ పార్టీ మూకలు తప్పుడు ప్రచారాలు మొదలెట్టారని విమర్శించారు.

# ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తాం

- ఈ ఏడాది జిల్లాలో 15వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు టార్గెట్..
- ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుంది
- జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనాటరింగ్ కమిటీ ఏర్పాటు
- పెదవేగిలోని ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ..



ఏలూరు/పెదవేగి (చైతన్యరథం): ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్దఎత్తున ప్రోత్సహించే దిశగా ఈఏడాది 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంట విస్తరించాలనే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బుధవారం పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు మరియు ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రోసెసర్లతో ఆయిల్ ఫామ్ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. కొత్త అధిక దిగుబడినిచ్చే రకాలు, కోకో వంటి అంతర్ పంటల అవగాహన డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ ప్రోత్సహించడం వరి, పొగాకు, తదితర పంటల నుండి పంట వైవిద్యీకరణ ఆయిల్ పామ్‌లో యాంత్రీకరణను ప్రోత్సహించడం మొదలైన వాటిపై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోనే పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధనా కేంద్రం ఉన్నతమైన స్థానంలో ఉందన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేక మంది రైతులకు ఆయిల్ ఫామ్ ప్రోసెసర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కేంద్రంలో దాదాపు 29 మంది శాస్త్రవేత్తలు ఉన్నారన్నారు. చక్కటి మౌలిక సదుపాయాలతో ఏలూరు జిల్లాలో ప్రత్యేకంగా పెదవేగి మండలంలో 250 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట పరిశోధన, టిష్యూకల్చర్ తదితర అంశాలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ రైతాంగానికి ఎక్కువ దిగుబడులు వచ్చే ప్రక్రియను, వివిధ పరిశోధనలను సంస్థ డైరెక్టర్ కంచర్ల సురేష్ లోతుగా వివరించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఉన్న 5 కంపెనీల ప్రతినిధులతో, శాస్త్రవేత్తలతో సుదీర్ఘంగా ఆయిల్‌ఫామ్ పంటసాగుపై సమీక్షించడం జరిగిందన్నారు. రైతాంగం పంటసాగులో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్నారు. అభివృద్ధిలో జిల్లాను 5వ స్ధానం నుంచి 3వ స్ధానంకు తీసుకువెళ్లేందుకు కృషిచేస్తున్నామన్నారు. జీడిపి పెరిగేందుకు ఉధ్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట మరింత విస్తరించాలని, రైతులను ప్రోత్సహించే విషయంపై ముఖ్యమంత్రి సమక్షంలో అనేక సందర్భాల్లో చర్చించడం జరిగిందన్నారు. ఈఏడాది 5 వేల హెక్టార్ల నుండి 15 వేల హెక్టార్లకు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని టార్గెట్‌గా నిర్ణయించామన్నారు. దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆయిల్ ఫామ్ పంటసాగులో పంట సమస్యలను వివరించారని, డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్‌ఫామ్ పంట సాగును ప్రోత్సహించేందుతు చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. పంటసాగులో రైతులు ఎదుర్కొంటున సమస్యల పరిష్కారంలో, క్షేత్రస్ధాయిలో వాస్తవ సమాచారం అందరితో పాలుపంచుకోవడంలో కొంత జాప్యం కనబడుతుందన్నారు. దీనిని పరిష్కరించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్ధాయిలో మోనాటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. రైతు సహాయకేంద్రంలో సిబ్బంది, క్షేత్రస్థాయిలో పర్యటించే హార్టికల్చర్ ఫీల్డ్ విస్తర్ణాధికారులతో పాటు ప్రధానమైన 5వ కంపెనీల ప్రతినిధులు పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోదన కేంద్రం సహకారంతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రతినెలా ఒక సమావేశం ఏర్పాటుచేసి సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పురుగుల నివారణకు ఎటువంటి ఎరువులు వినియోగించాలి, డ్రిప్ ఇరిగేషన్ తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చాలా దారుణంగా ఆయిల్ ఫామ్‌కు ఒక రూపాయి కూడా సబ్సిడీ ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, అదే విధంగా ఆయిల్ ప్రొడ్యూసర్లను కూడా మోసం చేసి సుమారు రూ. 54 కోట్లు బకాయిలు పెట్టిందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఎంతవరకు ప్రభుత్వం తరపున నిలబడగలమో పరిశీలిస్తామన్నారు. ఇటువంటి పొరపాటు ఇక జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు, రైతులు కష్టపడి తెచ్చుకున్న మొక్కలకు సంబంధించి రైతులకు అందించాల్సిన సబ్సిడీలో ఎటువంటి జాప్యం లేకుండా నూరుశాతం కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా చేసుకోగలిగితే డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ సాగును విస్తరింపచేయడంతోపాటు ఇతర జిల్లాల్లో కూడా రైతులను ప్రోత్సహించేందుకు వీలు కలుగుతుందన్నారు. అదే విధంగా 2027వరకు ఉన్న జాతీయ ఆయిల్ మిషన్, ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆలోచనలు మేరకు ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫామ్ సాగులో దేశంలో సింహభాగంలో నిలుస్తుందన్నారు. కేంద్రం నుండి రావల్సిన సబ్సిడీలను ప్రోత్సాహక విధానాన్ని అందిపుచ్చుకుని మన ప్రాంతంలో మెరుగైన ఆయిల్ ఫామ్ సాగును తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... జిల్లాలో పెదపాడు తదితర డెల్టా ప్రాంతంలో కూడా వరికి ప్రత్యమాయంగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. ఈ ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు మంచి డిమాండ్ ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయిల్ పామ్ పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే ప్రభాకర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

## సత్ప్రవర్తన కలిగిన 17 మంది ఖైదీల విడుదల



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా పలు జైళ్లలో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తోన్న 17 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. జైళ్లశాఖ ఎంపిక చేసిన 17 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితా రూపొందించగా దాన్ని హోం శాఖ పరిశీలన అనంతరం మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. 2025 ఫిబ్రవరి 1 వరకు నిర్దేశిత కాలంలో శిక్ష అనుభవిస్తోన్న ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించారు. జీవిత ఖైదీల మిగిలిన శిక్షను షరతులకు లోబడి రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాల్లో తెలిపింది. ఖైదీల ముందస్తు విడుదలకు రూ.50 వేల వ్యక్తిగత బాండ్ సమర్పించాలని షరతు విధించింది. విడుదలైన తర్వాత ఖైదీలు శిక్ష పూర్తయ్యే వరకు పోలీస్ స్టేషన్లో హాజరు కావాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. 3 నెలలకు ఒకసారి ప్రొబేషన్ అధికారి ముందు హాజరు కావాలని నిర్దేశించింది. విడుదలైన ఖైదీలు ఏదైనా నేరానికి పాల్పడితే తిరిగి అరెస్టు చేయాలని ప్రభుత్వం ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## అర్జీలు నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

ఏలూరు (చైతన్యరథం): పీజీఆర్ఎస్‌లో అందిన అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఇటీవల జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 376 అర్జీలను స్వీకరించారు. జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ సమస్యలపై నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలన్నారు. నిబంధనల మేరకు ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, లేకుంటే దరఖాస్తుదారులకు కారణాలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, సీఈవో శ్రీహరి, దేవకీదేవి వినతులు స్వీకరించారు.

# యుద్ధప్రాతిపదికన ఆపరేషన్ బుడమేరు చేపట్టండి

- గోదావరి-బనకచర్లపై అఖిలపక్షం వేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- జలవనరులశాఖ మంత్రి నిమ్మలతో అఖిలపక్షం భేటీ



అమరావతి (చైతన్యరథం): ముంపు నివారణ శాశ్వత పరిష్కారం కోసం ఆపరేషన్ బుడమేరును యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి పరిపాలన ప్రారంభంలో... గతేడాది వచ్చిన బుడమేరు వరదలతో వేలాది మంది ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వడంతోపాటు వారి ఆస్తులకు నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి బుడమేరు వరద ముంపు రాకుండా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. విజయవాడ బందరురోడ్డులోని క్యాంపు కార్యాలయంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడును అఖిలపక్షం నేతలు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా రామకృష్ణతోపాటు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగర కార్యదర్శులు దోనేపూడి శంకర్, జి.కోటేశ్వరరావు, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు తదితరులు బుడమేరు ఆపరేషన్ తక్షణమే చేపట్టాలని కోరారు. గతేడాది బుడమేరు ముంపుతో వచ్చిన అనర్ధాలను, ప్రజలకు జరిగిన ఆస్తి నష్టాలను వివరించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో బుడమేరు ఆపరేషన్ కోసం పెద్దఎత్తున నిధులు తీసుకురావాలని, బుడమేరు ముంపు పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బుడమేరు ప్రక్షాళనకు పటిష్టమైన చర్యలు తీసుకోకుంటే బుడమేరు ప్రవహించే ప్రాంతాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. అనంతరం మీడియాతో రామకృష్ణ మాట్లాడుతూ... గతేడాది వచ్చిన బుడమేరు వరదలతో పెద్దఎత్తున ఆస్తినష్టం జరిగిందని, ఆ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం చంద్రబాబు మంచిగా స్పందించడంతో ప్రజలు ఆనందించారన్నారు. అదే సమయంలో బుడమేరు ఆపరేషన్ పేరుతో ప్రక్షాళన చేస్తామని సీఎం చేసిన ప్రకటన ఇంతవరకు నెరవేరకపోవడంతో అఖిలపక్షం తరపున తామంతా ఆందోళనబాట పట్టామన్నారు. ఆపరేషన్ బుడమేరు చేపట్టడం వల్ల దాని ప్రవాహ ప్రాంతాల్లెన ఎన్టీఆర్‌జిల్లాతోపాటు విజయవాడ, కృష్ణా, ఏలూరు జిల్లాలకు విముక్తి కలుగుతుందన్నారు. ఆయా జిల్లాల్లో బుడమేరు పరివాహక ప్రాంతాల నుంచి కొల్లేరు వరకు దానిని ప్రక్షాళన చేయాలని సూచించారు. ఆపరేషన్ బుడమేరుకు రూ.8వేల కోట్ల ఖర్చవుతుందని, కేంద్ర ప్రభుత్వ నిధులతో దాన్ని సమకూరుస్తామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల చెప్పారన్నారు. ఇదే సమయంలో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మాటలు చెప్పినంత తరహాగా నిధుల విడుదలపై పెద్దగా స్పందించడం లేదని రామకృష్ణ మండిపడ్డారు. అటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం నిధుల కోసమే వేచిస్తున్నారేగానీ, ఇంతవరకు బుడమేరు ఆపరేషన్‌కు చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్రంలోను, రాష్ట్రంలోను ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కారు ఉందనే ప్రచారానికే పరిమితమయ్యారేగానీ, బుడమేరు ఆపరేషన్‌తోపాటు రాష్ట్రాభివృద్ధికి తగిన నిధులు మాత్రం రావడం లేదని స్పష్టంచేశారు. బుడమేరు ముంపుతో పెద్దఎత్తున ప్రకృతి వైపరీత్యం సంభవిస్తే, ఆశించినంత స్థాయిలో కేంద్రం నుంచి నిధుల్ని విడుదల చేయలేదని, బుడమేరు ప్రక్షాళనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం చూపలేకపోయారన్నారు. ఈ సమయంలో డబుల్ ఇంజన్ ఈ సర్కారు ఉండి ఏం లాభమో..?, దానికి వారే సమాధానం చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. ఏడాది తర్వాతనూ తాము బుడమేరుపై అంచనాల దశలో ఉన్నామని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. కనీసం ఎనికేపాడు దగ్గర ఉన్న అండర్ టెన్నెల్‌ను ఇంతవరకు వెడల్పు చేయలేకపోయారని, దీని ప్రభావంతో మళ్లీ భారీ వర్షాలు వస్తే.. బుడమేరు ముంపు పునరావృతం అయితే.. దానికి ప్రభుత్వమే సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టులపై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య విస్తృతంగా చర్చ జరుగుతోందని, దీనిపై హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారని వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వాలు గతంలోగానీ, ఇప్పుడుగానీ ఏకపక్షంగా పోతున్నారని మండిపడ్డారు. గత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైతం ఆయనే ఎవరికీ చెప్పకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునేవారని, ఇవాళ చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చాకనూ అదే ఏకపక్ష ధోరణి కొనసాగుతోందని, ఎలాంటి మార్పులేదని చెప్పారు. చంద్రబాబునూ ఏకపక్షంగానే నిర్ణయాలు తీసుకుని, వాటిని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకే పోవడం సరికాదని, దీంతో ప్రభుత్వం ఎవ్వరితో చర్చిస్తుందని ప్రశ్నించారు. రూ. 82కోట్ల అంచనాలతో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును రూపొందించారని, రాబోయే రోజుల్లో అది రూ. 2లక్షల కోట్ల వరకు ఖర్చయ్యే ప్రాజెక్టు అని వివరించారు. అంత ఖర్చుతో నిర్మించబోయే ప్రాజెక్టుపై కనీసం అఖిలపక్షం పార్టీలను చంద్రబాబు ప్రభుత్వం పిలిచి వివరాల్ని వెల్లడించకపోతే.. ఇంతకంటే అప్రజాస్వామికం మరేదైనా ఉందా? అని రామకృష్ణ ప్రశ్నించారు. ఇదే విషయంపై తాము మంత్రి నిమ్మల దృష్టికి తీసుకెళ్తే, సీఎం చంద్రబాబుతో మాట్లాడి, అన్ని పార్టీలతో సమావేశం ఏర్పాటుకు కృషి చేస్తామని అఖిలపక్షానికి హామీ ఇచ్చారన్నారు.

## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్



న్యూఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామన్నారు. అంతకు ముందు మంత్రి నారా లోకేష్ కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను శాలువాతో సత్కరించి యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అందించారు. అనంతరం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌ను ఢిల్లీలోని ఆయన నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్ బాబు, బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

## జగన్ ఉన్మాద ప్రవృత్తికి నిదర్శనమే పల్నాడు పర్యటన : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): జగన్ ఉన్మాద ప్రవృత్తికి నిదర్శనమే పల్నాడు పర్యటన అని నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యాఖ్యానించారు. జగన్ పల్నాడు పర్యటనకు పోలీసులు వంద మందికి మాత్రమే అనుమతిస్తే... వేలాది మందిని సమీకరించి బలప్రదర్శన చేయడం దుర్మార్గమన్నారు. ఇద్దరు అమాయకుల మరణానికి కారణమైన జగన్‌పై కేసు నమోదు చేయాలన్నారు. జగన్ ఒకరిని పరామర్శించడానికి వచ్చి మరో ఇద్దరి మరణానికి కారణమయ్యాడు. జగన్ కారణంగా నష్టపోయిన వ్యక్తి మరణాన్ని తెదేపాకు ఆపాదించాలని చూడడమే దారుణం. జరిగిన విషాదంపై జగన్, వైకాపా స్పందించకుండా పర్యటన కొనసాగించడం మరో దుర్మార్గం. పల్నాడు జిల్లాలో చిచ్చురేపడం కోసమే వైకాపా, జగన్ రెచ్చగొట్టే రాజకీయాలు.వైకాపా ఐదేళ్ల పాలనలో రాజకీయహింసను ప్రోత్సహించారు.. మళ్లీ అదే చేస్తున్నారు. ఇద్దరి మృతికి కారణమైన ఘటనలో బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ డిమాండ్ చేశారు.

## జగన్ లాంటి ఉన్మాది ప్రజాస్వామ్యానికి ప్రమాదకారి



విజయవాడ (చైతన్యరథం): జగన్ మోహన్ రెడ్డికి పల్నాడు పర్యటనకు పోలీసులు కేవలం 100 మందికి మాత్రమే అనుమతి ఇవ్వగా, వైకాపా వేలాది మందిని సమీకరించి బలప్రదర్శనకు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని, ఈ దుర్వ్యవహారానికి ఫలితంగా ఇద్దరు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని టీడీపీ నేత గన్నే ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పరామర్శ పేరుతో ఒక్కరిని కలవడానికి వచ్చి, మరో ఇద్దరి మరణానికి కారణమవడం విషాదకరమన్నారు. వైసీపీ నాయకత్వం ఎంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందో అర్థం చేసుకోవచ్చునని, జరిగిన ఘోర ఘటనపై స్పందించకుండా జగన్ పర్యటన కొనసాగించడం మరింత దారుణమన్నారు. తన పర్యటనతో ప్రాణ నష్టమొచ్చినా స్పందించని వ్యక్తి ప్రజల బాగోగులు చూస్తాడని ఎలా నమ్మాలి? గత ఐదేళ్ల వైకాపా పాలనలో రాజకీయ హింసలకు ప్రోత్సాహమిచ్చిన జగన్, మళ్లీ అదే మార్గంలో నడుస్తున్నారు. పల్నాడు జిల్లాలో మళ్లీ చిచ్చు రేపేందుకు, సామాజిక శాంతిని భంగపెట్టే దౌర్జన్య రాజకీయాలకు రంగం సిద్ధం చేయాలన్నదే జగన్ అసలైన ఉద్దేశ్యం. ప్రజల ప్రాణాలు పోతుంటే కూడా రాజకీయం చేసుకోవడం జగన్ రాజకీయ సంస్కృతికి నిదర్శనం. ఇద్దరు అమాయకుల మృతికి కారణమైన ఈ ఘటనపై పూర్తి స్థాయిలో పోలీసులు దర్యాప్తు జరిపి, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రాణ నష్టానికి కారణమైన జగన్, వైకాపా నాయకులను చట్ట ప్రకారం శిక్షించాలి. రాజకీయ లబ్ధి కోసం ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టే నియంత రాజకీయాలను తుడిచిపెట్టే శక్తి ప్రజల చేతుల్లో ఉంది. త్వరలోనే ఇలాంటి ఉన్మాదులకు ప్రజలు ఫుల్ స్టాప్ పెడతారని హెచ్చరించారు.

## నాగమల్లేశ్వరావు కుటుంబమేనా... డ్రైవర్ సుబ్రహ్మణ్యం, కోడికత్తి శ్రీను కుటుంబాల గుర్తులేవా జగన్ : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): "జగన్ చెప్పిన మాటలు నమ్మి... "వైనాట్ 175, మనమే గెలుస్తున్నాం. 9వ తేదీనే ప్రమాణ స్వీకారం" అన్న ఆయన అతి ఆత్మవిశ్వాసం చూసి, జగన్‌పై ఉన్న వెర్రి అభిమానంతో అప్పులు చేసి మరీ నాగమల్లేశ్వరావు గత ఎన్నికల వేళ వైసీపీ గెలుపుపై భారీస్థాయిలో పందేలు కాశాడు... ఫలితాలు వెలువడ్డాక వైసీపీ ఓటమిపై ప్రజల్లో వ్యక్తమైన హర్షాతిరేకాలను చూసి తట్టుకోలేక, అవమానభారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రజల నాడిని పసిగట్టలేని జగన్ పిచ్చిఆలోచనలకు అన్యాయంగా నాగమల్లేశ్వరరావు బలైపోయాడు. గతేడాది జూన్ 9న నాగమల్లేశ్వరరావు చనిపోతే, జగన్‌కు ఇప్పుడు ఆయన కుటుంబాన్ని పరామర్శించాలనే ఆలోచన రావడం సిగ్గుచేటు. నాగమల్లేశ్వరరావు జగన్ చెప్పినంత అమాయకుడు కాదు. అతనిపై వైసీపీ ప్రభుత్వంలోనే రెండుకేసులు నమోదయ్యాయి. తర్వాత వివిధ నేరాల్లో పలుసెక్షన్ల కింద అతనిపై పోలీసులు కేసులు పెట్టడం జరిగింది. నాగమల్లేశ్వరరావు చనిపోయింది జూన్ 9న అయితే.. కూటమిప్రభుత్వం ఏర్పడింది జూన్ 12న. అలాంటప్పుడు అతని చావుకు, టీడీపీ... కూటమి ప్రభుత్వం ఎలా కారణం అవుతాయో జగన్ చెప్పాలి? నాగమల్లేశ్వరరావు కుటుంబంపై జగన్‌కు అంతటి ప్రేమాభిమానాలే ఉంటే అతని అప్పులు తీర్చి, పోయిన పరువుప్రతిష్ఠలు కాపాడి, మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఆలోచన ఎందుకు చేయడు?

**వినుకొండ.. తెనాలి.. తాజాగా సత్తెనపల్లి ఘటన. ప్రతీది తన రాజకీయానికి వాడుకోవాలన్నదే జగన్ ఆలోచన**

ఎప్పుడో జరిగిన ఘటనల్ని కూడా ఇప్పుడు తన రాజకీయాలకు వాడుకుంటున్న జగన్ కు.. తన హయాంలో తన నియంతృత్వ, రాక్షస పాలనకు బలైన వారి కుటుంబాలు గుర్తుకు రాకపోవడం విచారకరం. డ్రైవర్ సుబ్రహ్మణ్యం.. కోడికత్తి శీను.. డాక్టర్ సుధాకర్.. అబ్దుల్ సలాం కుటుంబాలు జగన్ కు ఎందుకు గుర్తులేవు? జగన్ ప్రతి ఆలోచన.. ప్రతి అడుగు... ప్రతి చర్య ఆయన కుట్ర రాజకీయాల్లో భాగమనే చెప్పాలి. అందుకే ఎప్పుడు ఏది తనకు..తన రాజకీయానికి పనికొస్తుందో దాన్నే ఆయన తన స్వార్థానికి వాడుకునే ప్రయత్నం చేస్తాడు. దానిలో భాగమే వినుకొండలో రౌడీషీటర్, తెనాలిలో గంజాయి బ్యాచ్.. సత్తెనపల్లిలో నాగమల్లేశ్వరరావు కుటుంబాలకు పరామర్శ. మిర్చిరైతులకు పరామర్శ పేరుతో గుంటూరు మిర్చియార్డ్‌లో, పొదిలి పొగాకు కొనుగోలు కేంద్రంలో చేసింది కూడా జగన్ మార్క్ రాజకీయమే కానీ, నిజంగా రైతులకు న్యాయం చేయాలని కాదు. సత్తెనపల్లి పర్యటనలో పోలీసుల ఆంక్షలు, సూచనల్ని పెడచెవిన పెట్టిన జగన్ నిర్లక్ష్యం.. వైసీపీనేతల విచ్చలవిడి ప్రవర్తనే వెంగళాయపాలెం వాసి సింగయ్య, మరోవ్యక్తి మరణానికి కారణం " అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# శాంతిభద్రతలకు జగన్‌రెడ్డి విఘాతం

**•పరామర్శల పేరుతో సరికొత్త డ్రామాలు**

**• గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్**



గుంటూరు(చైతన్యరథం): పరామర్శల పేరుతో జగన్‌రెడ్డి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ డ్రామాలకు తెరతీస్తున్నారని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ధ్వజమెత్తారు. నగరంలో టీడీపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్, నగర మేయర్ కోవెల మూడి నాని, దాసరి రాజా మాస్టర్, జిల్లా నాయకులు పాల్గొన్నారు. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ కార్యకర్త రెంటపాళ్ల గ్రామానికి చెందిన నాగమల్లేశ్వరరావు చనిపోయిన ఏడాది తరువాత పరామర్శ పేరుతో జగన్ హల్చల్ చేశాడు. ఆయన పర్యటనలో ఒక వృద్ధుడు చనిపోయినా వారికి మానవత్వం లేదు. ఆసుపత్రిలో కూడా చేర్చకుండా క్రూరంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ప్రజలను మభ్యపెట్టేందుకే క్రిమినల్ ఆలోచనతో ఆయన పర్యటిస్తు న్నాడని మండిపడ్డారు. బెట్టింగులు పెట్టి నష్టపోయి ఆత్మహత్య చేసుకుంటే అలజడి సృష్టించాలన్న ఒక కుతంత్రంతోనే పర్యటనకు వచ్చారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి శాంతిభద్రతల విఫల మైందని ప్రజలను పక్కదారి పట్టించడానికి ఈ నాటకాలు ఆడుతు న్నారని ధ్వజమెత్తారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా తీరు మార్చుకోకుండా రాజకీయ మనుగడ కోసం, సానుభూతి కోసం డ్రామాలు ఆడటం సిగ్గుచేటని హితవుపలికారు.

## జగన్‌తో శాంతిభద్రతలకు విఘాతం : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే జగన్ కుట్రలు చేస్తున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని రూ.85 లక్షల విలువ చేసే సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తొలుత రాజగోపాల్ నగర్ లో స్థానికులు, ప్రజలకు ఘన స్వాగతం పలికారు. ఇక్కడ రూ.35 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, గాంధీ నగర్ లో రూ.25 లక్షలు, యానాది కాలనీలో రూ. 28 లక్షలతో శంకుస్థాపన చేశారు. కేవలం ఏడాది కాలంలోనే గుంటూరులో సుపరిపాలనకు తొలి అడుగు పడిందని, ప్రతి ప్రాంతంలో సుందరంగా మారుతోందన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం నిధులు జమ కావడంతో పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఇది చూసి వైఎస్సార్ సీపీ నాయకులు ఓర్వలేక పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంటిలోని ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం నిధులు జమ చేశామన్నారు. దీంతో బిడ్డల భవిష్యత్తుకు భరోసా లభించిందనే ధైర్యంతో ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో పని చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.

**యోగాడేను విజయవంతం చేద్దాం**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యోగా కార్యక్రమాల్లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉచిత యోగ శిక్షణ చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ నలువైపులా యోగా కేంద్రాలు, జిమ్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ షైక్ షాజీలా, కార్పొరేటర్లు ఎల్లవుల అశోక్, పఠాన్ రిహాన, జాగర్లమూడి శ్రీనివాస్, సయ్యద్ అన్వర్, వేల్పూరు కిరణ్,చెట్టు కనకారావు, పల్లెపోగు రమేష్, కోటా పిచ్చిరెడ్డి, పఠాన్ జబి, బెల్ల వెంకటేశ్వర్లు, షేక్ ముక్రం, బట్ట రాజా, అల్లం బాజీ, మాదాసు శేఖర్, సుబ్బారావు, ఐలా శ్రీనివాస్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## తల్లికి వందనం పడిందా? అంటూ ఫోన్
## నిముషాల్లో డబ్బులు కాజేస్తున్న సైబర్ నేరగాళ్లు



సమాజంలో రోజు రోజుకు వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఇప్పటికే విజయవాడ కమీషనరేట్ పరిధిలోని ప్రజలకు పలు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మొదలగు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూనే ఉన్నారు పోలీసులు .. దాంతో ఈ మధ్య  నగరంలో సైబర్ నేరాలు కాస్త తగ్గుముఖం పట్టాయి.

దాంతో  సైబర్ నేరగాళ్ళు ఈ మధ్య మాలు కొత్త పుంతలు తొక్కుతూ అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని వారికి ఫోన్ చేసి మీకు వివిధ పథకాల ద్వారా డబ్బులు పడేలాగా చేస్తాం అని మాయమాటల ద్వారా సైబర్ నేరాలు చేస్తున్నారు. ఈ విధంగా తాజాగా నున్న పోలీసు స్టేషన్ పరిదిలో ఇద్దరు మహిళలకు సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి మీకు తల్లికి వందనం పడలేదా మీ అక్కౌంట్ హోల్డ్‌లో ఉంది అని చెప్పి వారి ద్వారా ఫోన్ నుండి పలు దఫాలుగా డబ్బులు వేరొక అక్కౌంట్‌కు పంపించుకుని మోసం చేశారు. అప్పటికే ప్రభుత్వ పథకం డబ్బులు కోసం ఎదురుచూస్తున్న ఆ తల్లులు వారి ఉచ్చులో పడి వారి చెప్పినట్లుగా చేస్తూ వారికి తెలియకుండానే వారి ఖాతా నుండి డబ్బులు వారికి పంపేశారు ఎంతకీ డబ్బులు పడకపోగా ఉన్న డబ్బులు పోగా మోసపోయినట్లు గుర్తించి పోలీసులు ఆశ్రయించారు. దాంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. సైబర్ నరాల్లో చాలావరకు మోసాలు జరగడమే తప్ప డబ్బులు తిరిగి రావడం చాలా కష్టతరమవుతుందని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

ముఖ్యంగా ప్రభుత్వ పథకాల సమయంలో సైబర్ నెరగాళ్ల వాటిని అడ్డుగా పెట్టుకుని ప్రజల అవసరాన్ని క్యాష్ చేసుకునే పనిలో పడ్డారని కాబట్టి వాటి పట్ల కాల్స్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలంటున్నారు. ప్రజలు చాలా అప్రమత్తంగా అనవసరంగా తెలియని వ్యక్తులకు ఫోన్ స్క్రీన్ షేరింగ్ చేయడం గాని,  బ్యాంక్ వివరాలను గాని, ఓ.టి.పి.లను గాని చెప్పరాదని, వివిధ పథకాలకు డబ్బులు పడేలాగా చేస్తామని చెప్పి మీ అవసరాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్ళు నేరాలు చేస్తారని ప్రజలు ఇటువంటి నేరాలపై అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు.

# కూటమి ప్రభుత్వ ఏడాది పాలన బీసీలకు స్వర్ణయుగం

**●పెన్షన్లు పెంపు, తల్లికి వందనం పథకాల లబ్ధిదారులలో సింహభాగం బీసీలదే**

**●నిధులు, నామినేటెడ్ పదవులు, చట్ట సభలు, స్థానిక సంస్థలు.... రంగం ఏదైనా కూటమి ప్రభుత్వంలో బీసీలదే అగ్ర తాంబూలం**

**●ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్  జెడ్ శివ ప్రసాద్**



నెల్లూరు (చైతన్యరథం): బీసీ లపై దాడులు చేయాలంటే వణుకు పుట్టేలా బీసీ రక్షణ చట్టం విధివిధానాలను కూటమి ప్రభుత్వం సిద్ధం చేస్తుందని ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జెడ్ శివప్రసాద్ వ్యాఖ్యానించారు. బుధవారం నెల్లూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2025-26 రాష్ట్ర బడ్జెట్‌లో 47,457 కోట్ల రూపాయలను బీసీల అభివృద్ధికి కేటాయించడం జరిగిందని, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కేబినెట్‌లోని 8 మంది మంత్రులు, 38 మంది శాసనసభ్యులు బీసీలేనని అన్నారు. 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో 3700 కోట్ల రూపాయలను బీసీ కార్పొరేషన్‌ల కోసం ఖర్చు చేయడం జరిగిందని, నేటి కూటమి పాలనలో పెద్దఎత్తున నిధులు కేటాయించడం శుభపరిణామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌లకు నిధులు నిలిపివేసిందని, సబ్సిడీ రుణాలను రద్దు చేసి ద్రోహం చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌లను 20 నుండి 34 శాతం పెంచిన టీడీపీ... నేడు చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్‌ల అమలుకు తీర్మానం చేస్తూ కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. చేతి వృత్తులపై ఆధారపడిన 4.2 లక్షల మంది పేద బీసీ లకు ఆదరణ పథకం ద్వారా అత్యాధునిక పరికరాలు అందించిన టీడీపీ ప్రభుత్వం... నేడు ఆదరణ -3 పథకంకు ప్రతీ యేటా 1000 కోట్ల రూపాయలను కేటాయిస్తోందన్నారు. గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయించింది కూటమి ప్రభుత్వం. స్వర్ణ కారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. 20 లక్షల మంది మత్స్యకారుల ఉపాధిని దెబ్బ తీసే జీవో 217 ను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. “మత్స్యకారుల సేవలో“ పథకం కింద వేట నిషేధకాల భృతి రూ. 20 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. దేవాలయాల్లో నాయీ బ్రాహ్మణుల వేతనాలను 25 వేల రూపాయలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, వైసీపీ ప్రభుత్వ హయాంలో విశ్వవిద్యాలయాల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన అధికారులు మాత్రమే వీసీలు, రిజిస్ట్రార్‌లు అవకాశాలు పొందారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో బీసీలకు అవకాశాలు దక్కాయని, చేనేత రంగంపై ఉన్న జీఎస్టీను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. అంతేగాక పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తోందని, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లకు 10% కోత వేసి 16860 రాజ్యాంగబద్ధ పదవులు బీసీలకు దక్కకుండా చేశారని మండిపడ్డారు. బీసీ విద్యార్థులకు విదేశీ విద్య, స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్స్ దూరం చేశారు. 34 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారు. బీసీలకు 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశామని చెప్తున్న జగన్మోహన్‌రెడ్డి ఒక్క కార్పొరేషన్‌కు కూడా ఒక రూపాయి కేటాయించలేదన్నారు. ఎన్.బి.సి.ఎఫ్.డి.సి. పథకాలకు రాష్ట్ర వాటా చెల్లించకుండా ప్రోత్సాహకాలను బీసీలకు దూరం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఫీజు కింద ఏడాదికి 30 వేలు , ప్యాకెట్ మనీ 3వేలు అందించే కార్పొరేట్ కళాశాలల పథకం ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. బీసీ లంటే వెనుకబడిన వర్గాలు కాదు, దేశానికే వెన్నెముక లాంటి వారని గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా, సూపర్ సిక్స్ అమలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సూపర్ సక్సెస్ అయిందన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పి.ఎల్ రావు, మాజీ ఆప్కాబ్ ఛైర్మన్ పాల్ శెట్టి, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షులు పముజుల ప్రదీప్, కంచి జ్ఞానేంద్ర, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి కొమరిగిరి విజయమ్మ, చేనేత నాయకులు ఆశం సురేష్, బీసీ సాధికార సమితుల నాయకులు పాల్గొన్నారు.

# చివరి కోత వరకు మామిడికి సబ్సిడీ ఇస్తాం

**● రైతులకు భరోసా కల్పించిన చిత్తూరు కలెక్టర్**




చివరి పంట వరకు మామిడికి సబ్సిడీ అందిస్తాం. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు. కాయలు పక్వానికి వచ్చాకే కోసి గుజ్జు తయారీ పరిశ్రమకు తీసుకురండి’ అని కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. కలెక్టరేట్‌లో జేసీ శుభం బన్సల్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు నష్టపోకుండా తోతాపురికి మద్దతు ధర రూ.12గా నిర్ణయించడం జరిగిందని, అందులో ప్రాసెసింగ్ యూనిట్ వారు రూ.8, మరో రూ.4 ప్రభుత్వం సబ్సిడీగా చెల్లిస్తుందన్నారు. చివరి కోత వరకు కూడా రూ.4 సబ్సిడీని ప్రభుత్వం ఇస్తుందని స్పష్టంచేశారు. మామిడి రైతుల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను 0877-2236007 నెలంబరులో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. మామిడి గుజ్జు పరిశ్రమల వారు సిండికేట్ అయి రైతులకు అన్యాయం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మామిడి సీజన్ ముగిసే వరకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మామిడి గుజ్జు పరిశ్రమలు, మండీలు, ర్యాంపుల వద్ద అధికారులను నియమించామని, వారు రైతులకు సహకరిస్తారన్నారు. కాగా, ఈ ఏడాది తోతాపురి దిగుబడి పెరగడం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో మామిడి పల్ప్ ఎగుమతి తగ్గడంతో సమస్య తలెత్తిందన్నారు. తమిళనాడు, కర్ణాటకలో మామిడి గుజ్జు పరిశ్రమల నుంచి పార్లే, కోకకోలా, పెప్సీ కంపెనీ వాళ్లు కొన్నారని, దీంతో రెండేళ్లుగా మన జిల్లాలో పరిశ్రమల్లో మామిడి గుజ్జు నిల్వలు ఉండిపోయినట్లు చెప్పారు. గడిచిన వారం నుంచి జిల్లాలో రోజుకు 2వేల టన్నుల చొప్పున తోతాపురి కొనుగోలు జరుగుతోందని, ఇప్పటి వరకు 16వేల టన్నులు ప్రాసెస్ చేశారని వివరించారు. రూ.4 సబ్సిడీ వల్ల ఉమ్మడి జిల్లాలోని రైతులకు రూ.170 కోట్ల లబ్ధి కలగనుందన్నారు. ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సబ్సిడీ అందుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాశాఖాధికారి ప్రసాదరావు, ఉద్యానవన శాఖ అధికారి దశరథరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురంలో కూటమి నేతల ఫోటోలకు మహిళల పాలాభిషేకం



మార్కాపురం (చైతన్యరథం) : వైసీపీ ప్రభుత్వంలో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అమ్మఒడి వచ్చేదని ఇప్పుడు తల్లికివందనం పథకంలో కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికివందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల అకౌంట్లో డబ్బు జమ చేయడం జరిగిందని నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి వ్యాఖ్యానించారు. మార్కాపురం పట్టణంలోని 13వ వార్డులో తల్లికి వందనం లబ్ధిదారులతో ఆమె ముచ్చటించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో మహిళలు కేకును కట్ చేసి తమ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం నాయకులు, మహిళలు, తల్లికి వందనం లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఐటీ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి : సీఎం చంద్రబాబు

**● ఏపీటీఎస్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం... సంస్థ ఛైర్మన్‌ను మన్నవ మోహన్‌కృష్ణను అభినందించిన ముఖ్యమంత్రి**



అమరావతి (చైతన్యరథం): ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ఏపీటీఎస్ సంస్థని అభివృద్ధి పదంలో నడవటానికి కృషి చేస్తున్న ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం అభినందించారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థలో నూతనంగా తీసుకొచ్చిన సంస్కరణల గురించి మన్నవ ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలోని 26 జిల్లాలో నూతనంగా 26 ఏపీటీఎస్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రస్తుతం ఐటీ మేనేజర్ల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని, అంతేకాకుండా సైబర్ సెక్యూరిటీ సేవలను మరింత విస్తృత పరుస్తున్నామని మోహనకృష్ణ తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఐదు సంవత్సరాలు ఏపీటీఎస్ సంస్థ అనేది ఒక్కటి ఉంది అని కూడా ప్రజలకి తెలియలేదని, అలాంటిది మీ ప్రోత్సహంతో సంస్థ ప్రభుత్వానికి, ప్రజలకి వేవంతమైన సేవలు అందించేలా పనిచేస్తోందని మన్నవ మోహనకృష్ణను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రశంసించారు. ఐటీ సేవలు ప్రజలు మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని, ఏపీటీఎస్ అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మోహనకృష్ణకు సూచించారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి.. తల్లికి వందనం గురించి మాట్లాడటమా?




- ●పిల్లల బ్యాగులు, పుస్తకాలపై జగన్ రెడ్డి ఫోటోలెందుకు
- ●వైసీపీ అధినేత జగన్‌పై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే పరిటాల సునీత
- ●చెన్నేకొత్తపల్లి మోడల్ స్కూల్లో విద్యా మిత్ర కిట్లు పంపిణీ
- ●తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదన్న సునీత

రాప్తాడు (చైతన్యరథం): తల్లికి, చెల్లికి న్యాయం చేయకుండా బాధపెట్టిన వ్యక్తి తల్లికి వందనం గురించి మాట్లాడుతున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పాఠశాల కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు అందజేశారు. పాఠశాల మొత్తం పరిశీలించి.. కొన్ని చోట్ల లోపాలను సరిదిద్దుకోవాలని సూచించారు. భోజనం నాణ్యత కూడా పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ చదువుకు పెద్దపీట వేస్తున్నారన్నారు. పాఠశాలలంటే దేవాలయాలు అలాంటి చోట కూడా గత ప్రభుత్వ వైకాపా పాలకులు రాజకీయాలకు తెరలేపారన్నారు. ఎక్కడైనా పిల్లలకు స్వతంత్ర సమరయోధుల గురించి గొప్ప వ్యక్తుల గురించి చెప్పాలి కానీ.. సైకో జగన్ రెడ్డి పిల్లలకి ఇచ్చే స్కూల్ బ్యాగులపై కూడా తన ఫోటోలు వేయించుకున్నారన్నారు. ఈ వ్యవస్థను మార్చలన్న ఉద్దేశ్యంతో సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు కిట్ సరఫరా చేస్తోందన్నారు. ఇప్పుడు నాణ్యమైన విద్య కానుక కిట్లు కూడా అందిస్తున్నామని.. పిల్లలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఏ సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు మేము ముందుంటామని.. ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే మాత్రం చర్యలు తప్పవన్నారు...

**తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత మీకు లేదు**

సూపర్ సిక్స్ పథకాల అమలుతో వైసీపీ నేతలు ఏంచేయాలో దిక్కుతోచక నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని వైసీపీ నాయకులపై ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నగదు జమకావటంతో విమర్శలు చేసిన నాయకులు ఇప్పుడు మొహం ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో తమ బిడ్డల్ని బడికి పంపే ప్రతి తల్లి సంతోషంగా ఉందని.. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అందరికీ 15వేల రూపాయల చొప్పున సాయం అందిస్తున్నామన్నారు. అందులో పాఠశాల నిర్వహణకు తీసుకుంటున్న రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్‌రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే అది కూడా కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు, కుటుంబంలో ఎంతమంది ఉన్న తల్లికి వందనం ఇస్తోందన్నారు. పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా నారా లోకేష్ తల్లికి వందనం కార్యక్రమాన్ని తల్లులకు అందిస్తున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేర ఖర్చు చేస్తోందన్నారు. ఇలా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంటే ప్రజల్లో ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తోందోనన్న ఆందోళన వైసీపీ నాయకుల్లో కనిపిస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇప్పటికీ మీ కుట్ర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

# కష్టపడ్డ వారికే పదవులు... సంస్థాగత ఎన్నికలపై ఎమ్మెల్యే దగ్గుపాటి

- ●నాకోసం పని చేసినా.. చేయకపోయినా... పదవులు ఉంటాయి
- ●పార్టీ సంస్థ గత ఎన్నికల నిర్వహణపై సమావేశం
- ●తన అస్తిత్వం కోసమే జగన్ రెడ్డి పల్నాడు పర్యటన.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- ●జగన్ రెడ్డి పార్టీ ఇక కనిపించదన్న అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు
- ●ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలంగా మారింది




అనంతపురం అర్బన్ (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకుడికి పదవులు ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత ఎన్నికలపై రాయల్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. కర్నూలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, అనంతపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, టిడిపి కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర కన్వీనర్ కుమ్మర పోతులయ్య హాజరయ్యారు. అలాగే అర్బన్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా రికార్డు స్థాయి మెజారిటీతో నన్ను గెలిపించారన్నారు. ప్రతి బూత్‌లో మెజారిటీ వచ్చే విధంగా కార్యకర్తలు, నాయకులు పని చేశారన్నారు. ఇది మీరు ఇచ్చిన విజయమని మిమ్మల్ని ఎప్పటికీ మరువలేనన్నారు. ప్రతి డివిజన్ లోనూ పదవులపై పోటీ ఉంటుందని పోటీ లేని చోట ఏకగ్రీవంగా ఎన్నిక ఉంటుందన్నారు. పోటీ ఉంటే పార్టీ అధిష్టానానికి పేర్లు పంపుతామన్నారు. ఎన్నికల్లో నాకోసం పనిచేసిన చేయకపోయినా అవన్నీ పరిగణలోకి తీసుకోనని వారు తెలుగుదేశం పార్టీ నాయకుడు అయితే చాలని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి సర్వనాశనం చేశాడని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషిచేసి రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టారన్నారు. ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. జగన్ పల్నాడు పర్యటన కేవలం తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకేనన్నారు. ఎవరైనా పరామర్శకు వెళితే ఇలా మంది మార్బలంతో వెళ్తారా అని ప్రశ్నించారు. జగన్‌కి 11 సీట్లు మాత్రమే వచ్చాయని.. ఆయన కేవలం పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే అన్నారు. కానీ ఆయన ప్రతిపక్ష నేతగా చెప్పుకుంటూ తాను కూడా ఉన్నానని నిరూపించుకునేందుకు ఇలాంటి బల ప్రదర్శనలు చేస్తున్నారని విమర్శలు చేశారు.

మరోవైపు అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ఏ నాయకుడికి అన్యాయం జరగదన్నారు. పార్టీలో చిన్న తప్పు చేసినా సరే క్రమశిక్షణ చర్యలు కూడా ఉంటాయన్నారు. ప్రస్తుతం సంస్థాగత ఎన్నికల్లో కష్టపడ్డ వారికి మాత్రమే పదవులు ఉంటాయని స్పష్టం చేశారు. మరోవైపు జగన్ అసమర్థ పాలన వల్లే రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఏరోజైతే చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారో ఆరోజే జగన్ పతనం ప్రారంభమైందని త్వరలోనే పార్టీ భూస్థాపితమవుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలంగా మారిందని సంస్థాగత ఎన్నికల పరిశీలకులు లక్ష్మీనారాయణ, రామ్మోహన్ చౌదరి, కుమ్మరి పోతులయ్యలు అన్నారు. అందరికీ సమన్యాయం ఉంటుందన్నారు.

# తల్లికి వందనం అమలుతో వైసీపీ నేతలకు నిద్ర పట్టడం లేదు

- ●కూటమి ప్రభుత్వంపై వైసీపీ దుష్ప్రచారం
- ●ప్రభుత్వం 67లక్షల బిడ్డలకు ఇచ్చింది
- ●2029 ఎన్నికల్లో జగన్‌కు జీరో సీట్లు
- ●ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం): ఉనికి కోసం ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరిస్తున్న మాజీ సీఎం జగన్‌కు 2029 ఎన్నికల్లో జగన్‌కు ఒక్క సీటు కూడా రాదని, తల్లికి వందనం అమలుతో వైసీపీ నేతలకు నిద్ర పట్టడం లేదని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రేఖగౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ల చిత్రపటాలకు పాలభిషకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్ అమ్మఒడి కేవలం ఒక బిడ్డకు ఇస్తే, కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్న అంతమంది బిడ్డలకు రాష్ట్రంలో దాదాపు 67 లక్షల మంది తల్లుల ఖాతాలో రూ.13 వేల రూపాయలు జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుంటే వైసిపి నేతలకు నిద్ర పట్టడం లేదన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయాలతో ముందుకు పోతుంటే, వైసీపీ కేవలం తప్పుడు ప్రచారం చేసుకుని ఉనికి కాపాడుకుంటుందన్నారు. గతంలో వైసీపీ అమ్మఒడి రూ.13వేలు వేసిన సమయంలో 2 వేలు ఎవరి జేబులో పోయాయని ప్రశ్నించారు. పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 15వేలలో 2 వేల రూపాయలు కేటాయిస్తే దాన్ని వైసిపి తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వైసీపీ చెడు ప్రచారం చేస్తున్న దాన్ని కూటమి నాయకులు తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆడబిడ్డనిధి, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలు వరుసగా అమలు చేస్తున్నారని తెలిపారు.

## అనంతపురం జిల్లాలో యోగాకు స్థల పరిశీలన

నంబులపూలకుంట (చైతన్యరథం): దేశవ్యాప్తంగా ఈనెల 21న నిర్వహించే యోగాదినోత్సవం సందర్భంగా యోగా చేయడానికి మండలాధికారులు స్థలాన్ని పరిశీలించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మండలంలో తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని నాయకులు, అధికారులు అక్కడ స్థలాన్ని పరిశీలించారు. ఏర్పాట్లు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. అనంతరం గూటిబైలు జిల్లాపరిషత ఉన్నతపాఠశాలను తనిఖీ చేశారు. ఎంపీడీఓ పార్థసారథి ఎంఈఓ గోపాల్‌నాయక్, డిప్యూటీ ఎంపీడీఓ మాధవరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ చంద్ర శేఖర్‌నాయుడు, సర్పంచులు విష్ణుమూర్తి, శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ సురేష్‌బీ పంచాయతీ కార్యదర్శి హరి బాబు, ప్రేమశేఖర్, టూరిజం గైడ్ మనోహర్, సిఆర్పీ నగేష్‌నాయక్ పాల్గొన్నారు.





# తల్లికి వందనంతో ప్రతిగడపలో ఆనందం



బద్వేలు (చైతన్యరథం): తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడంతో ప్రతి గడపలో ఆనందం వెల్లివిరు స్తోందని బద్వేలు టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రితేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలు, వేగంగా రాష్ట్రాభివృద్ధి జరగడంచూసి ఓర్వలేని వైసీపీ నాయకులు తల్లికి వందనం పథకంపై విషం చిమ్ము తూ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. వైసీపీ నేతలు దిగజారుడు ఆరో పణలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకంగా పథకాలను అమలు చేస్తుండటంతో రాష్ట్ర ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు. అలాగే డొక్కా సీతమ్మ పథకం ద్వారా సన్న బియ్యంతో విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంగల్ రెడ్డి, రాగిమాను ప్రతాప్‌కుమార్, మస్తానబాబు, రామానాయుడు పాల్గొన్నారు.

# కబుర్ల దేవతకు కేంద్ర బాల సాహిత్య పురస్కారం



న్యూఢిల్లీ: కేంద్ర సాహిత్య అకాడమీ బుధవారం 2025 సంవత్సరానికి బాలసాహిత్య, యువ పురస్కారాలను ప్రకటించింది. మొత్తంగా 24 భాషల్లో ఉత్తమ రచనలను ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. తెలుగు భాషకు సంబంధించి గంగిశెట్టి శివకుమార్ రచించిన 'కబుర్ల దేవత (స్టోరీ) పుస్తకాన్ని కేంద్ర బాల సాహిత్య పురస్కారం వరించగా.. ప్రసాద్ సూరి రచించిన మైరావణ నవల సాహిత్య యువ పురస్కారానికి ఎంపికైంది. భారతీయ భాషల్లో సాహిత్య రంగంలో సుప్రసిద్ధమైన వ్యక్తులు జ్యూరీ సభ్యులుగా వ్యవహరించి పలు పుస్తకాలను ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు సిఫారసు చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ అధ్యక్షతన బుధవారం సమావేశమైన సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఈ పురస్కారానికి ఎంపికైన పుస్తకాల పేర్లను ప్రకటించింది. అయితే, ఈ ఏడాది డోగ్రీ భాషకు సంబంధించి యువ పురస్కారం ప్రకటించలేదు. దీంతో ఈ విభాగంలో 23 భాషల్లో ప్రచురితమైన పుస్తకాలకు మాత్రమే యువ పురస్కారాలు ప్రకటించారు

ఈ పురస్కార విజేతలకు త్వరలో ఢిల్లీలో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులను ప్రదానం చేయనున్నారు. దీనికింద గ్రహీతకు జ్ఞాపికతో పాటు రూ.50వేల నగదు అవార్డుతో సన్మానిస్తారు. తెలుగు భాషకు సంబంధించి బాల సాహిత్య పురస్కారాలకు జ్యూరీ సభ్యులుగా కన్నెగంటి అనసూయ, డా.ఎం భూపాల్ రెడ్డి, కిలపర్తి దాలినాయుడు వ్యవహరించగా.. యువ పురస్కారాలకు జ్యూరీ సభ్యులుగా జీవన్ చలం, కుప్పిలి పద్మ, పెద్దింటి అశోక్ కుమార్ ఉన్నారు.

# ఇండోనేషియాలో బద్దలైన అగ్ని పర్వతం

## *వెనక్కి మళ్లిన ఎయిర్ ఇండియా విమానం*



న్యూఢిల్లీ: ఎయిర్ ఇండియా విమానాలకు ఇబ్బందులు తప్పటం లేదు. తాజాగా తూర్పు ఇండోనేసియాలోని లెవోటోబి లకీ-లకీ అగ్నిపర్వతం బద్దలవడంతో.. దానికి సమీపం నుండి బాలికి వెళ్లే ఎయిరిండియా విమానం వెనక్కి మళ్లింది. అక్కడి నుంచి తిరుగుపయనమైన విమానం బుధవారం ఢిల్లీకి సురక్షితంగా చేరుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో భారత్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి బాలికి వచ్చే పలు అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్లు తెలిపారు. అగ్నిపర్వతం విస్ఫోటనం కారణంగా ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని.. తూర్పు ఇండోనేషియాలోని నుసా టెంగారా ప్రావిన్స్‌లోని విమానాశ్రయాన్ని మూసివేసినట్లు వెల్లడించారు.

తూర్పు నుసా టెంగారా ప్రావిన్స్‌లోని లెవోటోబి లకీ-లకీ అగ్ని పర్వతం మంగళవారం విస్ఫోటనం చెందడంతో.. దాదాపు 11 కి.మీ. ఎత్తులో బూడిద ఎగసిపడినట్లు వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం అగ్నిపర్వతంలో మళ్లీ విస్ఫోటనం సంభవించడంతో 1కి.మీ. ఎత్తులో దట్టమైన బూడిద ఎగసిపడుతున్నట్లు తెలిపారు. ఈ విస్ఫోటనం కారణంగా అగ్నిపర్వతం సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు స్థానిక విపత్తు నిర్వహణ సంస్థ అధికారి అవీ హల్లన్ తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని.. మాస్కులు ధరించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చివరిసారిగా ఈ ఏడాది మేలో లకిలకి పర్వతం పలుమార్లు బద్దలయ్యిందని తెలిపారు.

# శుభాంశు రోదసీ యాత్ర మరోసారి వాయిదా

న్యూఢిల్లీ భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మరోసారి వాయిదా పడింది. ఈ నెల 19న రోదసి యాత్ర ఉంటుందని తొలుత భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తెలిపినప్పటికీ.. అది 22కు వాయిదా పడింది. ఇప్పటికే సాంకేతిక కారణాలతో యాక్సియం-4 ప్రయోగం పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే.

ఈ మిషన్ కోసం ఉపయోగిస్తున్న ఫాల్కన్-9 రాకెట్లో ద్రవ ఆక్సిజన్ లీక్ అవుతున్నట్లు అధికారులు గుర్తించడంతో ఈనెల 11న జరగాల్సిన ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఆ సమస్య పరిష్కారమైనట్లు తెలిపిన ఇస్రో.. 19న రోదసీ యాత్ర ఉంటుందని వెల్లడించింది. అయితే... తాజాగా ఇది మరోసారి వాయిదా పడినట్లు ఇస్రో తెలిపింది.

ప్రయోగ తేదీపై ఇస్రో బృందం యాక్సియం సంస్థతో సుదీర్ఘ చర్చలు జరిపింది. ప్రయోగ సంసిద్ధతపై నాసా, స్పేస్ ఎక్స్ యాక్సియం స్పేస్ సంప్రదింపులు జరిపింది. ఇటీవల చేపట్టిన



మరమ్మతులు, వాతావరణ పరిస్థితులు, సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని జూన్ 22ను తదుపరి ప్రయోగ తేదీగా యాక్సియం స్పేస్ వెల్లడించిందని ఇస్రో తెలిపింది.

యాక్సియం-4 కింద మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి శుభాంశు రోదసియాత్ర చేపట్టనున్నారు. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్' ఈ మిషన్‌ను నిర్వహిస్తోంది. ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)లు ఇందులో భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ స్పేస్ క్యాప్సూల్‌ను ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి మోసుకెళుతోంది. ఇందులో శుభాంశు మిషన్ పైలట్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ ప్రయోగం తొలుత మే 29న జరగాల్సిఉంది. అయితే, వాతావరణం అనుకూలించకపోవడం, సాంకేతిక సమస్య తలెత్తడం వంటి కారణాలతో పలుమార్లు వాయిదా పడుతోంది.

ఇక, భూమి నుంచి బయల్దేరిన 28 గంటల తర్వాత ఈ వ్యోమనౌక.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అనుసంధానమవుతుంది. శుభాంశు బృందం అక్కడే 14 రోజుల పాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో ముచ్చటిస్తారు.

# ఫాస్టాగ్‌పై కేంద్రం కీలక నిర్ణయం

- 3000 రూపాయలతో వార్షిక పాస్
- దేశవ్యాప్తంగా ఎక్కడికైనా 200 ట్రిప్పులు
- ఆగస్టు 15 నుంచి అమలు




న్యూఢిల్లీ: వాహనదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్ కోసం రూ.3,000 చెల్లిస్తే ఏడాది పాటు ప్రయాణాలకు వర్తించేలా పాస్ ఇస్తారు. పాస్ తీసుకున్న రోజు నుంచి ఏడాది పాటు, లేదా జాతీయ రహదారులపై 200 ట్రిప్పుల వరకు.. ఏది ముందు వస్తే దానికి వర్తిస్తుంది. రూ.3,000 చెల్లించి ఫాస్టాగ్ బేస్ట్ పాస్ తీసుకుంటే ఏడాదిలో దేశవ్యాప్తంగా ఏ జాతీయ రహదారి పైనైనా 200 ట్రిప్పులు ప్రయాణించవచ్చని కేంద్ర రోడ్డు, రవాణాశాఖల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇది కార్లు, జీపులు లాంటి నాన్ కమర్షియల్ ప్రైవేట్ వాహనాలకే వర్తిస్తుందని చెప్పారు. ఈ నిర్ణయం ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ జాతీయ రహదారిపై ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు.

# హిందీ తప్పనిసరి కాదు

## - వెనక్కి తగ్గిన మహారాష్ట్ర ప్రభుత్వం



ముంబై: ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి చదివే పిల్లలందరికీ హిందీ విధిగా బోధించాలని ఇటీవల తీసుకున్న నిర్ణయం నుంచి మహారాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. తప్పనిసరి అనే పదాన్ని నోటిఫికేషన్ నుంచి తొలగించింది. ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బుధవారం మహారాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. అందులో 'తప్పనిసరి' అనే పదాన్ని తొలగించింది. హిందీకి బదులు మరో భాషను ఎంచుకునే అవకాశం విద్యార్థులకు కల్పించింది. అయితే, ఆ భాష నేర్చుకోవాలనుకునే తరగతిలో కనీసం 20 మంది విద్యార్థులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. అప్పుడే ఆ సబ్జెక్టు పాఠశాలల్లో అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆ భాషకు సంబంధించిన ఉపాధ్యాయుడి నియామకం కుదరకపోతే ఆన్‌లైన్ ద్వారా తరగతులు జరుగుతాయని వెల్లడించింది.

జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ) లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. ఈ విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలోనే హిందీని తప్పనిసరి చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనిపై 'మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రేతో పాటు శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే నుంచి కూడా తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో దీనిపై పోరాడేందుకు ఠాక్రేలు ఏకం కానున్నారనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

# ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి..సోదరుడి అంత్యక్రియలకు

## *- కంటతడి పెట్టిస్తున్న మృత్యుంజయుడి వీడియో*



దయ్యూ: అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాదం ఘటనలో మృత్యుంజయుడిగా నిలిచిన ఏకైక వ్యక్తి రమేష్ విశ్వాస్ కుమార్. స్వల్ప గాయాలతో ఆస్పత్రిలో చేరిన అతడు డిశ్చార్జ్ అయ్యారు. ఆ వెంటనే అతడు తన సోదరుడి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. ఈ దృశ్యం నెట్టింట ఎమోషనల్‌గా మారింది. ఇదే విమానంలో అతడితోపాటు ప్రయాణించిన అతడి సోదరుడు అజయ్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. విశ్వాస్ కుమార్ మంగళవారం రాత్రి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. డీఎన్ఏ పరీక్షలు పూర్తయిన తర్వాత అతడి సోదరుడి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అధికారులు అందించారు. యూకే నుంచి ఇప్పటికే అతడి బంధువులు ఇక్కడికి చేరుకున్నారు. దయ్యూకు చెందిన విశ్వాస్, అజయ్.. తమ కుటుంబ సభ్యులతో గడిపిన అనంతరం లండన్‌కు వెళ్తుండగా ఈ విమాన ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం ఉదయం దయ్యూలో అజయ్ అంత్యక్రియలు నిర్వహించారు. సోదరుడి పార్థివదేహాన్ని చూసి విశ్వాస్ కన్నీటి పర్యంతమయ్యాడు. అతడు సోదరుడి పాడె మోస్తున్న వీడియోలు నెట్టింట పలువురిని కంటతడి పెట్టించాయి. ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ రమేష్ విశ్వాస్‌ను ఆస్పత్రిలో ప్రధాని నరేంద్ర మోదీ పరామర్శించిన విషయం తెలిసిందే.

# నేనేం చేస్తానో ఎవ్వరికీ తెలీదు

***ఇరాన్‌పై దాడి చేస్తున్నారా? అన్న ప్రశ్నకు ట్రంప్ సమాధానం***



ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఘర్షణల్లో అమెరికా జోక్యం చేసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. తాజా పరిణామాలపై ట్రంప్ మరోసారి స్పందించారు. ఇరాన్ లేదా దాని అణుకేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసే యోచనలో అమెరికా ఉందా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పష్టతనిచ్చేందుకు ట్రంప్ నిరాకరించారు. అయితే, టెహ్రాన్ హద్దులు దాటిందని, దీనిపై స్పందించడం ఇప్పటికే చాలా ఆలస్యమైందన్నారు. వచ్చేవారం చాలా కీలక పరిణామం చోటుచేసుకోవచ్చని, అంతలోపే జరిగే అవకాశం కూడా ఉందని చెప్పారు. "వారం క్రితం.. ఇప్పటి పరిస్థితులకు చాలా తేడా ఉంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్లో జోక్యం చేసుకుంటానో లేదో తెలియదు. నేనేం చేయనున్నానో ఎవరికీ తెలియదు" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. వైట్ హౌస్‌లో చర్చలు జరిపేందుకు ఇరాన్ ప్రతిపాదన చేసిందని చెప్పిన ఆయన.. ఎప్పుడు, ఏవిధంగా అనే విషయాలను వెల్లడించలేదు. అయితే, టెహ్రాన్ ప్రస్తుతం తననుతాను రక్షించుకోలేని పరిస్థితిలో ఉందని, గగనతల రక్షణ వ్యవస్థలు కూడా లేవన్నారు. ఇరాన్ అగ్రనాయకత్వం గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. 'గుడ్లక్' అంటూ సమాధానమిచ్చారు. టెహ్రాన్‌తూ తన యంత్రాంగానికి ఇప్పటికే ఓపిక నశించిందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా జోక్యంపై స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతుండటంపై మాట్లాడుతూ.. దీర్ఘకాల యుద్ధాన్ని తాము కోరుకోవడం లేదన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదన్నదే తాను కోరుకుంటున్నానని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్ సుప్రీం లీడర్‌ను ఉద్దేశిస్తూ అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని.. ఆయన సురక్షితంగానే ఉన్నారని చెప్పారు. అయితే, ప్రస్తుతానికి ఆయన్ను చంపాలనుకోవడం లేదన్న ట్రంప్.. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని, లేదంటే పరిస్థితులు తీవ్రంగా మారుతాయని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై సుప్రీం లీడర్ ఖమేనీ ప్రతిస్పందిస్తూ.. లొంగిపోయే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఒకవేళ అమెరికా సైన్యం జోక్యం చేసుకుంటే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

# ఉగ్రవాదంపై ద్వంద్వవైఖరికి తావు లేదు: మోదీ



ఉగ్రవాదం మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. 'ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు' అని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నా యని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్ ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేదస్సు చుట్టూవున్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని నేడు ఐరో పాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# తెరపైకి ముజ్తబా ఖమేనీ?

***- ఇరాన్ తదుపరి సుప్రీం లీడర్‌పై చర్చ***

ఇజ్రాయెల్ భీకర దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ సన్నిహితులు, సైన్యంలోని అనేక కీలక అధికారులు ప్రాణాలు కోల్పోయారు. ఇదే సమయంలో ఇరాన్ లొంగిపోవాలంటూ ఇజ్రాయెల్, అమెరికాల నుంచి ఖమేనీపై ఒత్తిడి పెరుగుతోంది. తలొగ్గే ప్రసక్తే లేదని ఖమేనీ స్పష్టం చేస్తున్నప్పటికీ.. సన్నిహితులను కోల్పోవడం ఆయనకు ఎదురుదెబ్బగా పరిశీలకులు చెబుతున్నారు. దేశం తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్న వేళ కీలక వ్యక్తులను కోల్పోవడంతో ఆయన ఒంటరైపోయారనే వాదన కూడా ఉంది.

**సన్నిహితులను కోల్పోతూ..**

సుదీర్ఘకాలంగా ఇరాన్ పాలకుడిగా ఉన్న ఖమేనీకి అత్యంత విశ్వసనీయతతో వ్యవహరించే 15నుంచి 20మందితో కూడిన సలహాదారుల బృందం ఉన్నట్టు సమాచారం. సైనిక కమాండర్లు, మతపెద్దలు, రాజకీయ నాయకులు ఇందులో ఉన్నారు. అయితే, ఇజ్రాయెల్ ఇటీవల చేపట్టిన దాడుల్లో రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇన్ చీఫ్, నిఘా అధినేతతోపాటు అనేకమంది కీలక సలహాదారులు మరణించారు. పరిస్థితులు తీవ్రరూపం దాల్చడంతో ఖమేనీ కూడా రహస్య స్థావరంలో తలదాచుకున్నారు. అయినప్పటికీ అన్ని అధికారాలు ఆయన చేతుల్లోనే ఉన్నాయి. ఖమేనీది మొండి పట్టుదల అని, అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తారని దశాబ్దాలుగా ఆయన తీరును గమనిస్తున్న పలువురు నేతలు పేర్కొన్నారు.

ఇరాన్ సుప్రీం లీడర్‌ను లక్ష్యంగా చేసుకోవడం చాలా సులభమని, అయినప్పటికీ ప్రస్తుతానికి ఆయన్ను చంపే ఉద్దేశం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే చెప్పారు. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా ఖమేనీని హతమారిస్తేనే ఈ యుద్ధానికి ముగింపు ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే తదుపరి సుప్రీం లీడర్‌పై చర్చ మొదలైంది.

**ఎవరీ మొజ్జబా ఖమేనీ..?**

ఇరాన్ కొంతకాలంగా అంతర్గతంగా, అంతర్జాతీయంగానూ తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది. దేశంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలను నియంత్రించేందుకు, శాంతి భద్రతలను గాడిలో పెట్టేందుకు భద్రతా దళాలు ప్రయత్నిస్తుండగా.. మరోవైపు పాశ్చాత్య దేశాలు విధిస్తున్న ఆంక్షలతో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. ఈ ఆర్థిక భారమే దేశంలో అనిశ్చితికి దారితీసినట్లు నివేదికలు అంచనా వేస్తున్నాయి.

ఈ సమయంలోనే ఇజ్రాయెల్‌తో పెరుగుతున్న ఘర్షణపై సుప్రీం లీడర్ ఖమేనీ తనదైన శైలిలో వ్యవహరిస్తూ వస్తున్నారు. గత 20 ఏళ్లుగా పాలనా వ్యవహారాల్లో ఖమేనీ కుమారుడు మొజ్జబా ఖమేనీ కీలక పాత్ర పోషిస్తున్నట్టు సమాచారం.



వివిధ రాజకీయ వర్గాలు, మతపెద్దలు, సైనిక అధికారులను సమన్వయం చేయడంలోనూ ఆయనదే ముఖ్య భూమిక.

ఇరాన్ శక్తిమంతమైన రెవల్యూషనరీ గార్డ్స్ మొజ్జబాకు బలమైన సంబంధాలు ఉన్నాయి. దీంతో దేశ రాజకీయ, భద్రతా వ్యవస్థలపైనా ప్రభావం చూపగల సామర్థ్యం కలిగి ఉన్నట్టు సమాచారం. తాజా ఉద్రిక్త పరిస్థితుల్లో దేశాన్ని నడిపించడంలో ఖమేనీ కుమారుడు కీలకంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే ప్రభుత్వ వర్గాల్లోనూ అలీ ఖమేనీ తదుపరి వారసుడిగా మొజ్తబానే చెబుతుంటారు.

# బెదిరింపులకు లొంగే ప్రస్తే లేదు

***- ట్రంప్ వ్యాఖ్యలపై ఖమేనీ ప్రతిస్పందన***



ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియా రగులుతోంది. అగ్రరాజ్యం అమెరికా నేరుగా రణరంగంలోకి దిగనుందనే వార్తలు ఉద్రిక్తతలను మరింత పెంచేలా కన్పిస్తున్నాయి. ఈ పరిణామాలవేళ ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీనికి బదులుగా ఖమేనీ చేసిన పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. 'యుద్ధం మొదలైంది' అంటూ అందులో ఖమేనీ రాశారు. ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలపై ట్రంప్ నిన్న ఓ పోస్ట్ చేశారు. ఖమేనీ ఎక్కడ దాక్కొన్నారో తమకు తెలుసని పేర్కొన్న ఆయన.. ప్రస్తుతానికి చంపాలనుకోవడం లేదన్నారు. ఆయన బేషరతుగా లొంగిపోవాలని లేదంటే పరిస్థితులు తీవ్రంగా మారుతాయని హెచ్చరించారు. ఈ పోస్ట్ చేసిన కొన్ని గంటల తర్వాత ఖమేనీ 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ కన్పించింది. "నమి పేరుతో యుద్ధం మొదలైంది. అలీ తన జుల్ఫికర్ (కత్తి) కలిసి ఖైబర్‌కు వచ్చేశారు" అని అందులో రాశారు. దీంతోపాటు ఖడ్గం పట్టుకొని కోట గేటువద్ద ఓ వ్యక్తి ఉన్న ఫొటోను దీనికి జత చేశారు. కోటపై నిప్పుల వర్షం కురుస్తున్నట్టుగా ఆ చిత్రంలో ఉంది. ఈ పోస్ట్ చూస్తుంటే.. యుద్ధం మరింత తీవ్రమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. 7వ శతాబ్దంలో యూదుల పట్టణమైన ఖైబర్‌పై షియా ఇస్లాం మొదటి ఇమామ్ యుద్ధం చేసి అందులో విజయం సాధించారు. నాటి ఘటనను గుర్తుచేస్తూ ఖమేనీ ఈ పోస్ట్ పెట్టినట్టు 'టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్' కథనం పేర్కొంది. తర్వాత కాసేపటికే ఇరాన్ సుప్రీంలీడర్ మరో పోస్ట్ చేశారు. "మేం బలంగా ప్రతిస్పందిస్తాం. ఎవరిపైనా దయ చూపేది లేదు" అంటూ అందులో రాసుకొచ్చారు.

**కొనసాగుతున్న క్షిపణి దాడులు..**

మరోవైపు, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పరస్పర క్షిపణి దాడులు కొనసాగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున టెహ్రాన్‌లోని పలు ప్రాంతాల్లో పేలుడు శబ్దాలు వినిపించాయి. సైరన్లు మోగాయి. అటు టెల్ అవీవ్‌లోనూ పేలుళ్లు సంభవించాయి. ఉద్రిక్తతల దృష్ట్యా జెరూసలెంలోని అమెరికా ఎంబసీని శుక్రవారం వరకూ మూసేస్తున్నట్టు సంబంధిత అధికారులు ప్రకటించారు. ఇజ్రాయెల్‌పై హైపర్ సోనిక్ క్షిపణిని ప్రయోగించినట్టు ఇరాన్ వెల్లడించింది.

# పాక్‌లో బాంబు పేలుడు

**పట్టాలు తప్పిన జాఫర్ ఎక్స్‌ప్రెస్**

పాకిస్థాన్‌లో రైల్వే ట్రాక్‌పై బాంబు పేలుడు సంభవించింది. దీంతో అటుగా వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. స్థానిక మీడియా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. బుధవారం సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. దీని కారణంగా మూడు అడుగుల గుంత పడిందని పోలీసులు తెలిపారు. రైలుమార్గంలో ఐఈడీ బాంబు అమర్చడంవల్ల పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. పేలుడు నేపథ్యంలో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లోని ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదానికి సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది. కాగా.. ఇదే రైలు మార్చిలో హైజాక్‌కు గురైన సంగతి తెలిసిందే. పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు ఈ రైలును హైజాక్ చేశారు. అందులోని వందలాది మందిని బందీలుగా తీసుకొన్నారు. ఈక్రమంలో వారిని రక్షించడానికి వెళ్లిన పాక్ భద్రతాధికారులను కూడా హతమార్చారు. ఆ తర్వాత పాక్ అధికారులు ఆపరేషన్ చేపట్టి బందీలను విడిపించారు.



## ఆడియన్స్‌ని మోసం చేయను

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్. ది బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఫిల్మ్‌గా సిద్ధమైంది. ఈ సినిమా కథగురించి దర్శకుడు మారుతి ఏమంటున్నాడంటే.. ఇదొక ఎమోషనల్ స్టోరీ. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ స్క్రీన్స్‌పై ఇప్పటి వరకూ రాలేదన్నారు. ఎన్నో భావోద్వేగాలు ఉంటాయి. తాతయ్య, నానమ్మ, మనవడి కథను చూపించ నున్నాం. స్క్రీన్‌పై చూసిన తర్వాత ప్రేక్షకులు తప్పకుండా కనెక్టవుతారు'. సినిమాలోని హవేలి రాజ్మహల్ సెట్, వీఎఫ్ఎక్స్ వర్క్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ చిత్రాలకు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని కథకు అనుగుణంగా భారీ సెట్స్ వేశాం. వీఎఫ్ఎక్స్ విషయానికి వస్తే.. ప్రభాస్ సినిమాపై ప్రేక్షకుల్లో ఒక అంచనా ఉంటుంది. దానికి తగ్గట్టుగా వీఎఫ్ఎక్స్ వర్క్స్‌పై దృష్టిపెట్టాను. నిర్మాణ సంస్థ కూడా బడ్జెట్ విషయంలో ఎక్కడా వెనుకాడలేదు. ప్రేక్షకులను మేము మోసం చేయాలనుకోవడం లేదు. వాస్తవికతకు వీఎఫ్ఎక్స్‌ను జోడించాలనేదే మా ఉద్దేశం. పూర్తిస్థాయిలో ఒక అబద్ధపు ప్రపంచాన్ని సృష్టించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు" అని ఆయన చెప్పారు. సినిమా కోసం ప్రభాస్ ఎంతో శ్రమించారన్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించేందుకు ఆయన అన్ని విధాలుగా కష్టపడుతుంటారని



వివరించారు. డిసెంబర్ 5న పాన్‌ఇండియా స్థాయిలో సినిమా విడుదల కానుంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధికుమార్ కథానాయికలు. సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు.

## బ్లో అప్



ఆకాంక్ష శర్మ



## చిరు విశ్వంభర ఎప్పుడో?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా త్రిష హీరోయిన్‌గా దర్శకుడు వశిష్ఠ తెరకెక్కిస్తున్న సినిమానే "విశ్వంభర". భారీ ఫాంటసీ చిత్రంగా ప్లాన్ చేసిన సినిమా ఎప్పుడు విడుదలవుతుంది అనేది ప్రశ్నార్థకంగా మారింది. నిజానికి ఈ ఏడాది సంక్రాంతికి రావాల్సిన సినిమా ఇప్పటికీ కొత్త రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేసుకోలేదు. అయితే షూటింగ్ దాదాపు అయిపోయింది. చిరు కూడా మరో సినిమాకి మూవ్ అయ్యిపోయారు. మరి లేటెస్ట్‌గా సినిమా షూటింగ్ కోసం అప్డేట్ తెలుస్తుంది. దీని ప్రకారం ప్రస్తుతంమేకర్స్ ఓ ఐటెం నెంబర్‌ని తెరకెక్కిస్తున్నారట. ఇక ఈ సాంగ్ కంప్లీట్ అయ్యాక షూటింగ్ అంతా అయిపోయినట్టేనని వినిపిస్తుంది. మరి ఆ కొత్త రిలీజ్ డేట్ ఏంటి? అనే దాని కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఇప్పుడున్న సమాజానికి అవసరమైన సినిమా.. కుబేర



ధనుష్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కుబేర. శేఖర్ కమ్ముల దర్శకుడు. మంగళవారం సినిమా ఆడియో విడుదల చెన్నైలో వేడుకగా జరిగింది. ఇందులో పాల్గొన్న ధనుష్ చిత్ర బృందాన్ని, అభిమానులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు యాక్టింగ్ కంటే దర్శకత్వంపైనే ఎక్కువ ఆసక్తి ఉందన్నారు. అభిమానుల కోసమే సినిమాలు చేస్తున్నానన్నారు. "నాకు నటుడిగా ఉండటం కంటే దర్శకుడిగా ఉండటమే ఎక్కువ ఇష్టం. అభిమానుల కోసమే నేను నటుడిగా ఉండాలనుకుంటున్నా. నా సినిమాల కోసం వారు ఎదురుచూస్తుంటారు. అందుకే సినిమాల్లో నటిస్తున్నా. అలా కానిపక్షంలో యాక్టింగుకు ఫుల్‌స్టాప్ పెట్టేసి దర్శకత్వంపైనే పూర్తి దృష్టి పెట్టేవాడిని" అని ధనుష్ అన్నారు. 'కుబేర' గురించి మాట్లాడుతూ.. "కొవిడ్ సమయంలో 'ది గ్రే మ్యాన్' షూట్ చేస్తున్నప్పుడు శేఖర్ కమ్ముల ఈ కథ చెప్పారు. 20 నిమిషాల వీడియో కాల్లోనే ఆయన కథ వివరించారు. వెంటనే అంగీకరించాను. ఇందులో నటుడు నాగార్జునతో కలిసి వర్క్ చేయడం సంతోషంగా అనిపించింది. ఈ సినిమా నాకెంతో ప్రత్యేకం. తెలుగు, తమిళంలో మేము దీనిని షూట్ చేశాం. ఇప్పుడున్న సమాజానికి ముఖ్యమైన చిత్రమిది. సినిమాని అద్భుతంగా తీర్చిదిద్దాం. సినిమా విషయంలో నేనెంతో నమ్మకంతో ఉన్నా. నన్ను నమ్మి సినిమా చూడండి" అన్నారు. జూన్ 20న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

## అది.. అభిమానుల ఆశకావొచ్చు

నటుడు నాగచైతన్య, నటి సమంత కలిసి వర్క్ చేసిన చిత్రం 'ఏ మాయ చేసావె'. సుమారు 15 ఏళ్ల క్రితం విడుదలైన చిత్రం వచ్చే నెల 18న రీ రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యం లోనే 'ఏ మాయ చేసావె' రీ రిలీజ్ ప్రమోషన్స్‌లో సామ్-చై కలిసి పాల్గొన నున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఆయా వార్తలపై సమంత స్పందించారు. అందులో ఎలాంటి నిజం లేదని ఆంగ్ల వెబ్‌సైట్‌తో ఆమె చెప్పారు. ఇలాంటి వార్తలు ఎక్కడినుంచి పుట్టుకొస్తున్నాయో తనకు తెలియడం లేదన్నారు. "చిత్రబృందానికి సంబంధించిన



వ్యక్తులతో కలిసి నేను ఆ సినిమా ప్రమోట్ చేయడం లేదు. నిజం చెప్పాలంటే ప్రమోషన్స్‌కు దూరంగా ఉంటున్నా. ఇలాంటి వార్తలు ఎవరు కల్పిస్తున్నారో నాకు తెలియడం లేదు. ఆ సినిమాకు ఉన్న అభిమానులు నటీనటులు కలిసి ప్రమోట్ చేస్తే చూడాలనుకుని ఉండొచ్చు. ఏది ఏమైనా ప్రేక్షకుల దృష్టి కోణంపై ఒకరి జీవితం ఆధారపడి ఉండదు" అని ఆమె చెప్పారు. అనంతరం షూటింగ్ రోజులను గుర్తు చేసుకున్నారు. "నిజం చెప్పాలంటే నేను షూటింగ్‌లో పాల్గొన్న తొలి చిత్రం 'మాస్కోవెన్ కావేరి'. అందులో నా స్నేహితుడు రాహుల్ రవీంద్రన్ హీరోగా నటించాడు. ఆ సినిమాకు సంబంధించిన విషయాలు నాకు పెద్దగా గుర్తు లేవు. ఎందుకంటే తొలిరోజు షూట్ అయిన వెంటనే చాలా రోజులపాటు విరామం ఇచ్చారు. ఆ తర్వాత మళ్లీ ఎప్పుడో మొదలుపెట్టారు. దానివల్ల సినిమా విశేషాలు పెద్దగా గుర్తులేవు. నా రెండో చిత్రం 'ఏ మాయ చేసావె'కు సంబంధించిన అన్ని విషయాలు నాకు గుర్తున్నాయి. జెస్సీ-కార్తీక్‌లపై చిత్రీకరించిన ఇంటి గేటు సీన్ నా తొలి షాట్. కెరీర్ ఆరంభంలోనే దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మేనన్ కలిసి వర్క్ చేసినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది" అని ఆమె తెలిపారు.



## కూలీ.. ప్రమోషన్స్ షురూ!

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా అక్కినేని నాగార్జున సాలిడ్‌రోల్‌లో ఉపేంద్ర ఇంకా తదితర టాలెంటెడ్ స్టార్స్ కలయికలో దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రమే "కూలీ". తమిళ్ సహా తెలుగులోనూ భారీ హైప్‌వున్న సినిమానుంచి ఇక వరుస అప్డేట్స్ స్టార్ట్ కానున్నాయి. అయితే ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి ముందు సంగీత దర్శకుడు కంపోజ్ చేసిన మొదటి సాంగ్ కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సాంగ్‌పై ఫైనల్‌గా లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది. కోలీవుడ్ వర్గాల్లో అయితే ఈ పాట ఈ వారం లోనే విడుదలవుతుంది అని టాక్. ఇక దీనిపై అధికారిక ప్రకటన కూడా రానుందని, వీకెండ్‌కి సాంగ్ ఉండొచ్చని వినిపిస్తుంది. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉందో చూడాలి. ఈ భారీ ప్రాజెక్ట్‌ని సన్ పిక్చర్స్ నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి కూలి రెడీ అవుతోంది.

## యాక్షన్ సీక్వెన్స్‌లో పెద్ది



రామ్‌చరణ్ హీరోగా జాన్వీకపూర్ హీరోయిన్‌గా శివరాజ్‌కుమార్ తదితరులు నటిస్తున్న భారీ చిత్రమే పెద్ది. ఫస్ట్ షాట్‌తో మరిన్ని అంచనాలు అందుకున్న సినిమా తాలూకా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో ఎన్నో ఇంట్రెస్టింగ్ సీక్వెన్స్‌లు ఉండగా వాటిలో ఓ సాలిడ్ యాక్షన్ ఎపిసోడ్‌ని రామ్‌చరణ్‌పై మేకర్స్ తెరకెక్కిస్తున్నారట. ఈ సినిమాలో హైలైట్ ఎపిసోడ్స్‌లో ఒకటైన ట్రైన్ ఎపిసోడ్‌నే మేకర్స్ తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. రామ్ చరణ్ ఈ ఎపిసోడ్‌లో అదరగొడుతుండగా బిగ్ స్క్రీన్స్‌పై సన్నివేశం ఆడియెన్స్‌కి గట్టి ట్రీట్‌ఇస్తుందని టాక్. మరి ఇదెలా ఉంటుందో చూడాలి. ఇక ఈ సినిమాకి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అలాగే వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.